NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, గురువారం 19-09-2024 సంపుటి : 15 సంచిక : 86, పేజీలు 12 వెల : 4/-




3 లో..

### ఇన్ఫోసిస్‌తో ఎల్ఐసి ఒప్పందం



3 లో..

### ఎగుమతుల నేల చూపులు

## జమిలీ ఎన్నికలకు కేంద్రం
# గ్రీన్ సిగ్నల్

- వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ప్రధాని మోదీ అధ్యక్షతన నేడు కేంద్ర కేబినెట్ భేటీ
- 324ఎ, 325 అధికరణలు సవరణకు నిర్ణయం





న్యూఢిల్లీ నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఈ శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుకు ఆమోద ముద్ర లభించినట్లయితే దీంతో ఇక లోక్ సభ, అన్ని రాష్ట్రాల శాసన సభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తారు. దీనికోసం 324ఎ, 325 అధికరణలు సవరణ చేయాల్సి ఉంది.. దీనికి కూడా కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈ రామ్‌నాథ్ కోవింద్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఇచ్చిన సూచనల మేరకు తొలి దశగా లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగిన 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో దేశం మొత్తం నిర్ణీత వ్యవధిలో అన్ని స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో ఒకేసారి లోక్ సభతో పాటు అసెం బ్లీ ఎన్నికలు జరగగా మిగతా రాష్ట్రాల్లో ఒకే సారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగడం లేదు.



## ప్రజాస్వామ్యంలో జమిలి ఎన్నికలు సాధ్యం కావు : కాంగ్రెస్

వార్త 2లో



# సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమలకు చేయూత..

### కొత్త విధివిధానాలు ప్రకటించిన రేవంత్

ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపన, అభివృద్ధి దిశగా చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకువచ్చింది. ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు.

వార్త 2లో



నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని మున్సిపల్ శాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముందుగా పార్టీ నాయకులే కార్యాలయానికి కూల్చివేసే అవకాశం ఇవ్వాలని , కూల్చనట్లయితే మున్సిపల్ శాఖ అధికారులు కూల్చివేయాలని ఆదేశించింది

## బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

- గులాబీ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు
- కార్యాలయ క్రమబద్ధీకరణ పిటిషన్ కొట్టివేత
- కట్టిన తర్వాత అనుమతి ఏమిటి
- నేతలను తలంటిన హైకోర్టు
- 15 రోజులలో ఆ భవనాన్ని కూల్చేయాలని ఆదేశం
- అలాగే రూ. లక్ష రూపాయిలు జరిమానా విధింపు

వార్త 2లో



వార్త 2లో

## దళితులపై ఇంత
# కర్కశత్వమా..?

- ఆ బిడ్డలే కాంగ్రెస్ సర్కార్‌కు ఘోరి కడుతరు..!
- జూపల్లిపై కేటీఆర్ ఫైర్

దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు.

## పాలసీ డాక్యుమెంట్ లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు : సీఎం

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఓపెన్ ఎకానమీకి శ్రీకారం చుట్టి గొప్ప ఆర్థిక విధానాలను తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులు మారినా విధానాలు అలాగే కొనసాగుతాయని చెప్పారు. 1995-2004 మధ్య చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొస్తే, వైఎస్ఆర్ దానిని కొనసాగించారన్నారు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని తెలిపారు. సంస్కరణల వల్లే ఐటీ, ఫార్మా రంగాల్లో నం. 1గా ఉన్నామన్నారు.





## పన్నులు చెల్లించాల్సిందే

- కార్పొరేషన్ అల్టిమేటమ్
- 15 రోజులలో మొత్తం చెల్లించాలంటూ ప్రకటన
- ప్రకటనలపై బుడమేరు బాధితుల గరం గరం
- రంగంలోకి దిగిన చంద్రబాబు
- కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం
- పన్నులు వసూళ్లు తక్షణం నిలిపివేయాలని ఆదేశం ..

వార్త 2లో

## భక్తులకు సీపీ ఆనంద్ విజ్ఞప్తి..

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

భాగ్యనగరంలో వినాయక నిమజ్జనాలు రెండో రోజు కూడా కొనసాగు తున్నాయి. నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్ వద్ద వేలాది వినాయకులు బారులు తీరాయి. ఈరోజు మధ్యాహ్నానికి నిమజ్జనాలు పూర్తి అయ్యే అవకాశం ఉంది. మరోవైపు గణేష్ నిమజ్జనాలు ఆలస్యం అవుతుండ టంతో స్వయంగా సీపీ సీవీ ఆనంద్ రంగంలోకి దిగారు. గణనాథులను నిమజ్జనాలకు త్వరతగతిన తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు ఓ విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభాయత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారు జామున స్టార్ట్ చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతో పాటు... సామాన్య జనాలకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు.



# బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

## గులాబీ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు

## కార్యాలయ క్రమబద్దీకరణ పిటిషన్ కొట్టివేత

## కట్టిన తర్వాత అనుమతి ఏమిటి

## నేతలను తలంటిన హైకోర్టు

## 15 రోజులలో ఆ భవనాన్ని కూల్చేయాలని ఆదేశం

## అలాగే రూ. లక్ష రూపాయిలు జరిమానా విధింపు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని మున్సిపల్ శాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముందుగా పార్టీ నాయకులే కార్యాలయానికి కూల్చివేసే అవకాశం ఇవ్వాలని , కూల్చనట్లయితే మున్సిపల్ శాఖ అధికారులు కూల్చివేయాలని ఆదేశించింది.కాగా నల్గొండలో నిర్మించిన పార్టీ ఆఫీసును రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది ఆ పార్టీ.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆఫీస్ నిర్మాణం చేయకముందు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి అని వ్యాఖ్యనించింది. నిర్మించిన తర్వాత ఎలా అనుమతి ఇస్తారని న్యాయమూర్తి పిటిషన్ దారులను ప్రశ్నించారు. అంతేకాకుండా అనుమతి లేకుండా పార్టీ కార్యాలయం నిర్మాణం చేసిన బీఆర్ఎస్ పార్టీ లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చే యాలంటూ మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంతకుముందే పలుసార్లు ఆదేశిం చారు. కాగా ఆయన ఆదేశాలకు వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు కోర్టుకు వెళ్లగా ఇప్పుడు అక్కడ కూడా కారు పార్టీకి చుక్కెదురైంది. దీంతో ఆ కార్యాలయం కూల్చివేతకు అధికారులకు సిద్ధమవుతున్నారు.

# పన్నులు చెల్లించాల్సిందే

## కార్పొరేషన్ అల్టిమేటమ్

## 15 రోజులలో మొత్తం చెల్లించాలంటూ ప్రకటన

## ప్రకటనలపై బుడమేరు బాధితుల గరం గరం

## రంగంలోకి దిగిన చంద్రబాబు

## కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం

## పన్నులు వసూళ్లు తక్షణం నిలిపివేయాలని ఆదేశం ..

విజయవాడ నీలగిరి వార్త ప్రతినిధి

బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజల బాధల్ని పట్టిం చుకోకుండా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నెలాఖర్లోగా ఆస్తి పన్నులు చెల్లించాలని హెచ్చరించడంపై ఏపీ ప్రభుత్వం స్పందించింది. విజయవాడ నగరంలో దాదాపు రెండున్నర లక్షల కుటుంబాలు వరద ముంపుకు గురయ్యాయి. వీరిలో కనీసం లక్షన్నర కుటుంబాలు తీవ్రంగా వరద నష్టాన్ని ఎదుర్కొన్నాయి. దాదాపు పది రోజులు వరద ముంపులో కట్టుబట్టలతో మునిగిన ప్రజలకు వీఎంసి హెచ్చరికలు ఆందోళనకు గురి చేశాయి. ఆస్తి పన్ను వసూళ్లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పన్ను వసూళ్లను తాత్కలికంగా నిలిపివేశారు.విజయవాడలో నెలకొన్న వరద పరిస్థితుల వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండటం, వరద ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన 32 డివిజన్‌లలో మూడు నెలల పాటు పన్ను వసూళ్లు వాయిదా వేశారు. నగరంలోని 1, 5,7,15,16,17,18,19, 20,21,22,30, 32, 40, 41,42,43,44, 45,46,47,54,55, 56,57,58, 59, 60,61,62,63,64 డివిజన్లలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో మూడు నెలల పాటు ఆస్తి పన్ను, నీటి పన్ను, డ్రైనేజీ తదితర పన్నుల వసూళ్లను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

## ఏం జరిగిందంటే

విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తి నగరంలోని 32 డివిజనల్లో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులుగా మారారు. పది రోజుల పాటు వరద ముంపులో చిక్కుకున్న ప్రజలు ఇప్పుడిప్పుడే ఇళ్లకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆదివారం జారీ చేసిన ప్రకటనతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. వరద బాధితులపై ఏమాత్రం సానుభూతి లేకుండా సెప్టెంబర్ 30వ తేదీలోగా పన్ను బకాయిలు చెల్లించాలని హెచ్చరికలు జారీ చేయడంపై ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆగ్రహం వ్యక్తమైంది. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను బకాయి దారులంతా తమ తమ ఆస్తి పన్ను, మంచి నీటి కుళాయి చార్జీలు, డ్రైనేజి చార్జీలు, వాటర్ మీటర్ చార్జీలు, ఖాళీ స్థలముల పన్నులను మొదటి అర్ధ సంవత్సరానికి సెప్టెంబర్ 30వ తేదీలోగా చెల్లించాలని ఆదివారం నగర పాలక సంస్థ ప్రకటించింది. 30వ తేదీలోపు పన్ను చెల్లించకపోతే జరిమానాలు ఉంటాయని, నగరంలోని 3 సర్కిల్ కార్యాలయాల్లో , విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పన్నులు చెల్లించాని పేర్కొన్నారు.

## ఎటు చూసినా కన్నీళ్లే

విజయవాడ నగరంలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో లక్షలాది మంది కట్టుబట్టలతో మిగిలారు. ఒక అంతస్తులోపు ఉన్న భవనాలు, రేకుల షెడ్లు, పెంకుటిళ్లలో ఉంటున్న వారికి కట్టుబట్టలు మినహా ఏమి మిగల్లేదు. సెప్టెంబర్ 1వ తేదీ తెల్లవారుజామున నిద్రలో ఉండగా వరద ముంచెత్తడం ప్రాణాలు కాపాడుకునే క్రమంలో ఎవరికి ఏమి మిగలకుండా పోయింది.ఈ క్రమంలో నగర పాలక సంస్థ పన్ను బకాయిల కోసం ప్రకటనలు ఇవ్వడం వరద బాధితుల్లో ఆగ్రహానికి కారణమైంది. వరద బాధితులకు ఇంటి పన్ను రద్దు చేయకపోగా, 15 రోజుల్లో చెల్లించకపోతే పెనాల్టీ పడుతుందని హెచ్చరిస్తూ ప్రకటనలు విడుదల చేయడంపై రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విజయవాడ నగరంలో 32 డివిజన్లలో దాదాపు 2,70,000 కుటుంబాలకు పైగా వరద ముంపుకు గురయ్యారు. వీరిలో కనీసం లక్షన్నర కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉండే అల్పాదాయ వర్గాలకు చెందిన వారే ఉంటారు. దాదాపు 8 లక్షల మంది జనాభా వరదల్లో నీట మునిగి సర్వస్వం కోల్పోయారు. ఉపాధి లేక, వస్తువులు, వాహనాలు పాడైపోయి దుర్భర పరిస్థితులలో వేలాదిమంది చిక్కుకున్నారు. వేతన జీవులు మినహా అసంఘటిత రంగంలో ఉపాధి పొందే వారి పరిస్థితి ఘోరంగా ఉంది. వరద ముప్పును హెచ్చరిం చడంలో విఫలమైన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యంత్రాంగం పన్ను వసూళ్ల విషయంలో మాత్రం ప్రకటనలివ్వడంపై వరద బాధితులు మండిపడుతున్నారు..

# సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమలకు చేయూత..

## కొత్త విధివిధానాలు ప్రకటించిన రేవంత్

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపన, అభివృద్ధి దిశగా చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకువచ్చింది. ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు.

### అవే ప్రధాన అడ్డంకులు..

ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ఆరు అడ్డంకులను ఈ కొత్త పాలసీ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. 1)భూమి సౌలభ్యత, 2)మూలధన లభ్యత, 3)ముడిపదార్థాల అందుబాటు, 4)శ్రామిక శక్తి కొరత, 5)సాంకేతిక సౌలభ్యత లేకపోవడం, 5) మార్కెట్ లతో అనుసంధానం లేకపోవడం వంటి అంశాలు తెలంగాణలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ అడ్డంకులను తొలగించడానికి 40ప్రతిపాదనలు చేసింది. సరసమైన ధరలకు భూమిని అందించడం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందుబాటులో ఉంచడం, నైపుణ్యం గల కార్మికుల లభ్యత మెరుగు పరచడం, నూతన సాంకేతికతను ప్రోత్సహించడం, మార్కెట్ లతో అనుసంధానత మెరుగుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవబోతున్నట్లు పాలసీలో పేర్కొంది.

### మహిళలు, ఎస్సీ ఎస్టీలకు ప్లాట్లు రిజర్వు

ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు కొత్త పాలసీలో ప్రభుత్వం పేర్కొంది. వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామికి పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నదని తెలిపింది. ఈ 10 పారిశ్రామిక పార్కుల్లో 5 ఎంఎస్ఎంఈ పార్కులు ఉండనుండగా వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నదని, ఎంఎస్ఎంఈల కోసం ప్రభుత్వం 24/7 పని చేయనున్నదని పేర్కొంది.టీఎస్ ఐ పాస్ తో పెద్ద కంపెనీలకే ప్రయోజనం : జయేశ్ రంజన్‌గతంలో ఉన్న ఉన్న టీఎస్ ఐపాస్ పాలసీ వల్ల పెద్ద పెద్ద కంపెనీలకే ప్రయోజనం ఉందని, అందువల్ల కొత్త ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈల కోసం పాలసీ ఉండాలని సూచించారని ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు.దేశంలో ఎంఎస్ఎంఈలకు సంబంధించి మన రాష్ట్రం మధ్యస్థంగా ఉందని ఈ పరిస్థితి నుంచి మెరుగుపడేలా ఈ నూతన పాలసీ రూపొందించామన్నారు. కంపెనీలు, సంస్థలతో పోలిస్తే ఎంఎస్ఎంఈలు అనేక సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంటున్నాయని, వీటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందిచాలనేది ఈ పాలసీలో పొందుపరిచామన్నారు. ఈ ఎంఎస్ఎంఈలకు మానవ వనరులు అందుబాటులో ఉండాలని చూస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించామన్నారు. నూతన ఎంఎస్ఎంఈ పాలసీపై చాల నమ్మకం ఉందన్నారు. ఈ పాలసీని అమలు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబంధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, ఉత్సాహవంతులైన పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# ప్రజాస్వామ్యంలో జమిలి ఎన్నికలు సాధ్యం కావు : కాంగ్రెస్

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికకు కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసింది. ఒకే దేశం ఒకే ఎన్నికపై కోవింద్ కమిటీ సిఫార్సులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఖర్గే మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతో తాము విభేదిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం పనిచేయదని స్పష్టం చేశారు. మన ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే అవసరమై నప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఖర్గే పేర్కొన్నా రు. కాగా, వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రక్రియకు ఇవాళ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ అందజేసిన రిపోర్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ఎట్టి పరిస్థితుల్లోనైనా జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామని ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే.రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదన చేసింది. సెప్టెంబర్‌లో ఆ ప్యానెల్ ఏర్పాటైంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే కోవింద్ ప్యానెల్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. న్యాయశాఖ ఆ రిపోర్టును ఇవాళ కేంద్ర క్యాబినెట్ ముందు ప్రవేశపెట్టింది. వంద రోజుల మోదీ సర్కార్ పాలన సందర్భంగా ఈ రిపోర్టును ముందుకు తీసుకువచ్చారు.

# దళితులపై ఇంత కర్కశత్వమా..?

## ఆ బిడ్డలే కాంగ్రెస్ సర్కార్‌కు ఘోరి కడుతరు..!

## జూపల్లిపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు.బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా ? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు.మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలిచేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు. దీంతో మంత్రి నోరు మూయండని బాధితులను బెదిరించారు. సెక్యూరిటీ వారిని అడ్డుకున్నారు. న్యాయం కోసం వస్తే పట్టించుకోలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# జానీమాస్టర్‌పై ఫోక్సో కేసు నమోదు

## పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్

## బృందాలుగా గాలిస్తున్న పోలీసులు

## జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా ఉన్న సమయంలోనే జానీ ముంబై హోటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం(323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలిని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది.

# రాహుల్‌గాంధీని అంతం చేస్తామంటారా?

## అంతంత మాటలంటున్నా మౌనం వహిస్తారా


## మోడీ, అమిత్ షాల మద్దతుతోనే కొందరి వ్యాఖ్యలు

## బిజెపి నేతల తీరుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

## చర్యలు తీసుకోవాలంటూ షర్మిల డిమాండ్

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపెద్ద టెర్రరిస్టు అంటూ బీజేపీ, శివసేన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం నాడు వన్ టౌన్ గాంధీ విగ్రహం దగ్గర ఏపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల భారీ నిరసన చేశారు. ఆ నిరసనలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. రాహుల్ గాంధీపై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, మస్తాన్ వలీ, జేడీ శీలం, నరహరశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజి ధర్నాలో పాల్గొన్నారు. మోడీ కేడీ, కిలాడి అంటూ నినాదాలు చేశారు. నోరు పారేసుకున్న నేతలపై అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ వాస్తవాలు మాట్లాడితే తీవ్రవాదం అంటారా అని మండిపడ్డారు. ఆయన అడిగిన అంశాలపై సమాధానాలు చెప్పే ధైర్యం ఉందా అని అన్నారు. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. అదే తీవ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని.. మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని దుయ్యబట్టారు. ముస్లింలు, దళితులకు అన్యాయం చేసిన పార్టీ బీజేపీ అని వ్యాఖ్యలు చేశారు. అగ్రవర్ణాలకే అన్ని కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలవారి కోసం బీజేపీ ఎప్పుడైనా పనిచేసిందా అని ప్రశ్నించారు. ప్రధాన పోస్టుల్లో ఎంతమంది ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో దళితులపై 35శాతం దాడులు జరిగాయన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. బీజేపీ దారుణాలను ఎత్తిచూపి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. నేడు రాహుల్ గాంధీకే బీజేపీ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌పై నోరుపారేసుకున్న నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత అని, అలాంటి వ్యక్తిని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తుంటే ఆ పార్టీ అధిష్ఠానం అస్సలు స్పందించడం లేదని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోదీ, షా లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందని షర్మిల అన్నారు. ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని.. వారి ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు? ఏది తీవ్రవాదం? ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు. వాళ్లకు అభివృద్ధిలో వాటా లేదని చెప్పడం తీవ్రవాదమా? అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని చెప్పడం తీవ్రవాదమా? ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలి. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ. అన్ని కులాలను, మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ. అన్ని మతాలకు, కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది. రాహుల్ గాంధీని తీవ్రవాది అంటున్నారని షర్మిల మండిపడ్డారు. రాహుల్ అమ్మమ్మ, నాన్న ఇద్దరు తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారు. ఈ విషయం బీజేపీకి తెలియదా? రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు. రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీకి లేదు. బీజేపీ అంటే మతతత్వ పార్టీ. మత చిచ్చు పార్టీ. బీజేపీ తీవ్రవాదుల పార్టీ. మతాల మధ్య చిచ్చుపెట్టాలి.. అందులో చలి కాచుకోవాలి. ఇదే బీజేపీ సిద్ధాంతం. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ తీవ్రవాది పార్టీ అనడానికి నిదర్శనం కాదా? కేవలం అగ్ర వర్ణాలకు కొమ్ము కాయడం తీవ్రవాదం అనిపించుకోదా? అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తుంది. ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జుమ్లా పార్టీ. బీజేపీ అంటే భారతీయ జూట పార్టీ. రాహుల్ గాంధీ గారి వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించింది. ఈ దేశంలో బీజేపీకి మించిన వేర్పాటు వాదుల పార్టీ ఇంకోటి ఉందా? మసీదుల మీద, చర్చ్ ల మీద, క్రిస్టియన్లు, ముస్లీం ల మీద ఊచ కోత కోసిన టెర్రరిస్టు పార్టీ ఈ బీజేపీ కాదా? ముస్లీం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పడం టెర్రరిజం అనరా? ఈ దేశంలో అగ్రవర్ణాల కొమ్ము గాస్తున్నది బీజేపీ కాదా? కేవలం 10 శాతం మంది మీ తొత్తుల చేతుల్లోనే భారతీయ వ్యాపారం మొత్తం కేంద్రీకృతం కాలేదా? కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఎంత మంది దళిత, గిరిజనులు ఉన్నారు? వెనుక బడిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ 40 శాతానికి ఎందుకు తగ్గించారు? ఓబీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఎందుకు 15 శాతానికి తగ్గించారు? దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు? 10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి? వీటికి బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి. బీజేపీని హెచ్చరిస్తున్నం..



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# వివాదాల్లో 'సెబి' అధిపతి



సెబి ఛైర్‌పర్సన్ ఆ సంస్థ చరిత్రలో ఎన్నడూ లేనంతగా వరుస విమర్శలకు గురౌతున్నారు. షేర్ మార్కెట్‌లో అక్రమాలు జరగకుండా నియంత్రించాల్సిన సంస్థ అధిపతే అక్రమాల్లో మునిగిపోయారని రుజువులు బయటకురావడం కంచే చేను మేసినట్లుగా వుంది. శరవేగంగా కుబేరుల జాబితాలో చేరిన అదానీ అక్రమ వ్యాపారాల గురించి బయటపెట్టిన హిండెన్‌బర్గ్ సంస్థ%ొ%ఆ అక్రమాల్లో సెబి ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ కూడా భాగస్వామి అని తాజాగా ఆధారాలను బయటపెట్టింది. ఈ వ్యవహారంపై అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు సెబి తేలు కుట్టిన దొంగల్లా వున్నంత మాత్రాన నేరం న్యాయమైపోదు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఛైర్మన్‌ను నియమించేది ప్రధానమంత్రి, ఆ ప్రధానమంత్రికి అత్యంత సన్నిహితుడు అదానీ, ఆ అదానీ అక్రమ వ్యాపారానికి తోడ్పడింది, అందులో భాగస్వామిగా వున్నది సెబి ఛైర్‌పర్సన్ అయినప్పుడు ఇది కేవలం ఒక వ్యక్తి లేదా సంస్థ చేసిన ఆర్థిక అక్రమ వ్యవహారం కాదు. దేశాధికారాన్ని అడ్డుపెట్టుకుని చెలరేగుతున్న కార్పొరేట్, మతతత్వ శక్తుల అపవిత్ర వికృత రూపంలో దీన్ని ఒక భాగంగానే చూడాలి. సరళీకరణ విధానాల ఆశ్రిత పెట్టుబడి అవినీతి చరిత్రలో ఇది మరో అధ్యాయంగా పరిశీలించాలి.

### సెబి ఎందుకు ఏర్పడింది?

ప్రపంచీకరణ అంటేనే అవినీతీకరణ అని ప్రపంచబ్యాంకు మాజీ అధ్యక్షుడు స్టీఫెన్ స్టిగ్లిట్జ్ తన అనుభవం నుండి చెప్పారు. మన దేశంలో 1991 నుండి అమలైన ఆ ఆర్థిక విధానాల వల్ల షేర్ మార్కెట్‌లో అవినీతి, అక్రమాలు పెరుగుతాయని పెద్ద వ్యాపారులకు, పెట్టుబడిదారులకు తెలుసు. అందుకనే కేంద్ర ప్రభుత్వం ద్వారా తమ వ్యాపారాలకు, తమ డబ్బుకు రక్షణ కల్పించుకోవడానికి 1988 ఏప్రిల్‌లో సెక్యూరిటీస్ అండ్ ఎ్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా అనే చట్టబద్ధత లేని సంస్థను ఏర్పాటు చేసుకున్నారు (ప్రపంచీకరణ విధానాల దుష్ఫలితాల మీద పెట్టుబడిదారులకు ఎంత స్పష్టత వుందో చూడండి). వాస్తవానికి స్వాతంత్ర్యం వచ్చిన 1947 నుండే 'మార్కెట్ నియంత్రణ అధికారం, క్యాపిటల్ ఇష్యూస్ చట్టం' అమలులో వుంది. అయితే సరళీకరణ విధానాల వల్ల షేర్ మార్కెట్ వ్యాపారం, అందులో అక్రమ పద్ధతులు పెరుగుతున్నందున 1988 నాటి 'సెబీ'ని 1992 జనవరి నుండి చట్టబద్ధ సంస్థగా పార్లమెంట్‌లో ఆమోదం పొంది కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కింద పని చేస్తుంది. చట్టంలో 'సెబీ' పని క్లుప్తంగా ఇలా పేర్కొన్నారు. "సెక్యూరిటీలలో పెట్టుబడిదారుల (వాటాదారుల) ప్రయోజనాలను రక్షించడం, ఇలాంటి వ్యాపార అభివృద్ధిని ప్రోత్సహించడం, సెక్యూరిటీల మార్కెట్‌ను నియంత్రించడం". షేర్ మార్కెట్ గొంగళి లాంటిదని అందులో అక్రమాల వెంట్రుకలు వుంటాయని అప్పటికే ప్రపంచ అనుభవం వుంది. 'సెబీ'ని ఏర్పాటు చేసిన కాల మహిమో ఏమో గానీ అదే సంవత్సరమే హర్షద్ మెహతా కుంభకోణం బయటపడి షేర్ మార్కెట్ అల్లకల్లోలం అయ్యింది. ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకు పూర్తి అధికారాలు సెబీ కి లేవని ఆ సంస్థ మొదటి ఛైర్మన్ జి.వి. రామకృష్ణ అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సలహాదారుడు మాంటెక్ అహ్లూవాలియాకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చారు. ఆ తర్వాత కొద్దికాలానికే కేతన్ పరేఖ్ కుంభకోణం, తదనంతరం కుంభకోణాల పరంపర కొనసాగుతూనే వుంది. అతి తక్కువ కాలంలో ప్రపంచ కుబేరుడుగా అవతరించిన గౌతమ్ అదానీ షేర్ మార్కెట్ వ్యాపారం అక్రమాల పుట్ట అని, తన షేర్ల ధరను ఎక్కువగా చూపించి లాభపడ్డారని, దాని లెక్కల్లో కూడా అనేక అక్రమాలు వున్నాయని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ అనే సంస్థ తీవ్రంగా విమర్శించింది. గత సంవత్సరం జనవరి నెలలో చేసిన ఈ విమర్శలు ఎలా సరైనవో 88 ప్రశ్నలతో అదానీకి సవాలు చేసింది. ఈ సవాలుపై కొద్ది రోజులు అదానీ, సెబి, కేంద్ర ప్రభుత్వమనే త్రిమూర్తులు మౌనం పాటించారు. అయితే అదానీ షేర్లు భారీగా పడిపోవడంతో, 88 ప్రశ్నల్లో 65 ప్రశ్నలకు మాత్రమే అదానీ సంస్థ అరకొర జవాబులు ఇచ్చి కీలకమైన వాటిని వదిలేశారు. అంతే కాకుండా అమెరికా సంస్థ తనపై చేసిన విమర్శలు దేశంపై దాడిగా అదానీ ప్రకటించుకున్నారు (సహవాస లక్షణాలు ఎక్కడికిపోతాయి?). ఈ అక్రమాలను సెబి ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ ఉద్దేశ్యపూర్వకంగానే సక్రమంగా విచారణ చేయలేదని హిండెన్‌బర్గ్ విమర్శించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణ జరిపి అదానీ గ్రూపు అక్రమాలకు పాల్పడినట్లుగా ఆధారాలు లేవని, సెబి ఛైర్‌పర్సన్ తన విధులు సక్రమంగా నిర్వహించారని 2023 నవంబర్ 24న తీర్పు చెప్పింది. అయితే హిండెన్ బర్గ్ మాత్రం తన విమర్శలను కొనసాగిస్తూ, అదానీ గ్రూపును కాపాడడంతోపాటు, అదానీ సోదరుడు వినోద్ అదానీ పెట్టిన డొల్ల (నకిలీ) కంపెనీల్లో సెబి ఛైర్‌పర్సన్, ఆమె భర్త పెద్ద ఎత్తున లాభపడ్డారని మరోసారి తాజాగా ఆధారాలను బయటపెట్టింది. **హిండెన్‌బర్గ్ అంటే ఏమిటి ?**

ఈ సంస్థను అమెరికా లోని న్యూయార్క్‌లో 2017లో నాథన్ ఆండర్సన్ అనే వ్యక్తి స్థాపించారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఇన్ఫోసిస్‌తో ఎల్ఐసి ఒప్పందం

### నూతన డిజిటల్ వేదిక ఏర్పాటు లక్ష్యం

**ముంబయి :**




టెక్ కంపెనీ ఇన్ఫోసిస్‌తో ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కాలంతో పాటు టెక్నాలజీని అందిపుచ్చుకోవడాని.. మరింత మెరుగైన డిజిటల్ వేదికను అందుబాటులోకి తేవాలని నిర్దేశించుకుంది. డిజిటల్ వినూత్నత, విలువ పరంగా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ చొరవకు నాయకత్వం వహించడానికి ఎల్ఐసికి సహకారం అందించనున్నట్లు ఇన్ఫోసిస్ పేర్కొంది. త్వరలోనే తదుపరితరం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడాన్ని ప్రారంభిస్తుందని తెలిపింది. ఇది ఎల్ఐసి ఖాతాదారులు, ఏజెంట్లు, ఉద్యోగులకు ఓమ్నిచానెల్ ఎంగేజ్‌మెంట్, డేటా ఆధారిత హైపర్ పర్సనలైజ్డ్ అనుభవాలను అందించనుంది. భారీ స్థాయి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులను అమలు చేయడంలో దాని విస్తృత అనుభవం, బ్యాంకింగ్, ఫైనాన్షియల్.. ఇన్సూరెన్స్ రంగాలలో మరింత నైపుణ్యం పెంచుకోవాలని ఎల్ఐసి భావించింది. కృత్రిమ మేధా (ఏఐ) క్లౌడ్ నైపుణ్యాలను ఎల్ఐసిలో కూడా ప్రవేశపెట్టనున్నామని ఇన్ఫోసిస్ సిఇఒ, ఎండి సలీల్ పరేఖ్ తెలిపారు. ఇది ఎల్ఐసి అభివృద్ధికి ఎంతగానో దోహదం చేయనుందన్నారు. దీంతో పాలసీదారులు, ఏజెంట్లు, ఉద్యోగులు అధునిక టెక్నాలజీ అనుభవాలను పొందనున్నారని ఎల్ఐసి ఎండి, సిఇఒ సిద్ధార్థ మోహంతి పేర్కొన్నారు.

# మారుతి సుజుకి ఫ్రాంక్స్ టర్బో క్యాంపెయిన్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ ఇటీవల ఆవిష్కరించిన ఫ్రాంక్స్ టర్బో విక్రయాల కోసం ప్రత్యేక క్యాంపెయిన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. పవర్‌ఫుల్ ఇంజిన్, స్టన్నింగ్ డిజైన్ కలిగిన ఈ కారు థ్రిల్లింగ్ అనుభవాన్ని ఇవ్వనుందని ఆ కంపెనీ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్థో బెనర్జీ పేర్కొన్నారు. 1.0 లీటర్ కె సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌తో ఆవిష్కరించిన లీటర్‌కు 21.5 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందన్నారు.




# 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

**న్యూఢిల్లీ :**


గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌ను సెప్టెంబర్ 27న ప్రారంభిస్తున్నట్లు ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా తెలిపింది. ప్రతీ ఏడాది నిర్వహించే ఈ సేల్‌లో ఎప్పటిలాగే తమ ప్రైమ్ వినియోగదారులకు ఒక్క రోజు ముందు 26 నుంచే అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎస్‌బిఐ డెబిట్, క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేసిన వారికి అదనంగా 10 శాతం తగ్గింపును ఇవ్వనున్నట్లు అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సౌరభ్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ సేల్‌లో పలు కొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తేనున్నామన్నారు. అమెజాన్ పే, ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డుపై 5 శాతం వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తున్నామన్నారు.




# నేటి నుండి యుపిఐ ద్వారా 5 లక్షలు పంపవచ్చు..

**ఢిల్లీ :**

నేటి నుంచి యుపిఐ ద్వారా ప్రత్యేక లావాదేవీలను జరపవచ్చు. పన్ను సెటిల్‌మెంట్‌తో సహా ప్రత్యేక లావాదేవీల కోసం రూ. 5 లక్షల వరకు బదిలీ చేయవచ్చు. ఇది యుపిఐ లావాదేవీ పరిమితిని పెంచాలనే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పిసిఐ) ప్రతిపాదనను నేటి నుంచి అమల్లోకి అమలుచేస్తున్నారు. ప్రస్తుతం రూ.లక్షగా ఉన్న పరిమితిని రూ. 5 లక్షలకు పెంచారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, షేర్ పెట్టుబడులు మరియు ఆర్.బి.ఐ రిటైల్ డైరెక్ట్ పథకాలకు యుపిఐ లావాదేవీలపై పరిమితులు కూడా ఇదే విధంగా పెంచబడ్డాయి. తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకులు మరియు యుపిఐ యాప్‌లను ఎన్పిసిఐ ఆదేశించింది.




# ఎగుమతుల నేల చూపులు

### పెరిగిన దిగుమతులు

### 10 నెలల గరిష్టానికి వాణిజ్య లోటు

**న్యూఢిల్లీ :**

భారత్ స్వయం సమృద్ధి సాధిస్తోందన్న మోడీ ప్రభుత్వ వర్గాల ప్రకటనలకు.. ఆచరణకు తీవ్ర అంతరం ఉంది. దేశ ఎగుమతులు నేల చూపులు చూస్తోంటే.. మరోవైపు దిగుమతులు ఎగిసిపడటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లడంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ఎగమతులు తగ్గడం.. దిగుమతుల పెరగడంతో ఆగస్టులో దేశ వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగి.. 10 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. దీంతో వరుసగా రెండో మాసంలోనూ అత్యధిక వాణిజ్య లోటు చోటు చేసుకున్నట్లయ్యింది. ఇది అధిక విదేశీ చెల్లింపులకు దారి తీయనుంది.

### పసిడి దిగుమతులు రెట్టింపు..

"గడిచిన ఆగస్టులో బంగారం దిగుమతులు రెట్టింపై 10.06 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 ఇదే మాసంలో 4.9 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 మార్చి తర్వాత తొలిసారి బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య లోటు పెద్ద విషయం కాదు. అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలను అగ్ర దేశాలతో పోల్చలేము. విదేశీ మారకం సమస్యలేమీ లేవు. ఇది పెద్ద విషయమేమీ కాదు." అని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భర్త్వాల్ పేర్కొన్నారు."ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మేఘాలు నెలకొన్నప్పటికీ రత్నాలు, ఆభరణాలు, పెట్రోలియంయేతర భారత ఎగుమతులు మెరుగ్గానే ఉన్నాయి. ఇది కొంత ఉపశమనం కలిగిస్తోంది. పెట్రోలియం ధరలలో క్షీణత చమురు దిగుమతి బిల్లుకు మంచిది. ఇది ఆగస్టులో 11.01 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అయితే.. ఇది పెట్రోలియం ఎగుమతుల విలువను దెబ్బతీస్తుంది" అని సునీల్ భర్త్వాల్ పేర్కొన్నారు.



# జెఎమ్ఈటీల ఘోడు వినే వారేవ్వరు?

## అవినీతి రహిత సింగరేణిగా తీర్చిదిద్దుదాం- సిఎండి ఎన్.బలరామ్..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

అవినీతి అక్రమాలను అరికట్టేందుకు సింగరేణి విజిలెన్స్ వ్యవస్థ మరింత వేగవంతంగా పని చేయాలని సంస్థ చైర్మన్ ఎన్ బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ వేదికగా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని, కాంట్రాక్టర్లు చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు నిఘా వ్యవస్థ రహస్యంగా పరివేక్షించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు లేని కాంట్రాక్టర్ల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని దళారుల మాటలు నమ్మి కార్మికులు మోసపోవద్దని అన్నారు. నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడానికి విజిలెన్స్ విభాగం పనిచేస్తుందని అన్నారు. తప్పుడు పనులకు పాల్పడి ఆన్ ఫిట్ అయితే వారికి సంస్థ నుండి రావాల్సిన డబ్బులు రావని కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సిఐడి నివేదిక ప్రకారం దళారుల పై చర్యలు ఉంటాయని ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. అవినీతి పరుల సమాచారం విజిలెన్స్ 9491144104 నెంబర్ విభాగానికి అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని పేర్కొన్నారు.

## స్వేచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మందమర్రి స్వేచ్ఛత హీ సేవలో భాగంగా బుధవారం పట్టణంలోని మినీ ట్యాంక్ బాండ్ ముఖద్వారం వద్ద శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు ప్రారంభిస్తు నేను సైతం అంటూ భాగస్వామ్యం ఆయారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వేచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్ని వార్డ్ లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ మున్సిపల్ కార్యాలయ ఫీల్డ్ స్టాఫ్, మెప్మా రిసోర్స్ పర్సన్స్ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

### మరుసటి రోజు నమజ్జనం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు

### సజావుగా పూర్తి చేశామన్న సిపి సివి ఆనంద్

**హైదరాబాద్, నీలగిరి వార్త**

గణెళిశ్ నిమజ్జన కార్యక్రమం నగరంలో బుధవారం కూడా కొనసాగడం పోలీసులకు పరీక్ష పెట్టింది. ఎంతో పక్కాగా వ్యూహం రచించినా బుధవారం కూడా కొనసాగడంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. గణెళిశ్ నిమజ్జనం త్వరగా పూర్తిచేసేందుకు 25వేల మంది సిబ్బంది నిర్విరామంగా కృషి చేశారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. రెండు షిఫ్టుల్లో పనిచేశారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటలకి గణెళిశ్ శోభాయాత్ర చివరి భాగం ఎంజే మార్కెట్ వరకు చేరుకుందన్నారు. కొన్ని వాహనాలు మాత్రమే అప్రోచ్ రోడ్లలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 11 రోజుల్లో లక్ష విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనమైనట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని విభాగాల అధికారులకు అభినందనలు తెలిపారు. 8-9 గంటల మధ్య దాదాపు రోడ్లన్నీ సాధారణ ట్రాఫిక్ వెళ్లేందుకు వీలుగా అందుబాటులోకి వస్తాయని ఆశించినట్లు సీపీ చెప్పారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభాయత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారుజామున నిమజ్జనాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతో పాటు... సామాన్య జనాలకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు. వచ్చే ఏడాది నుంచి అయినా ఈ పద్ధతి మానుకోవాలని కోరారు. 11వ రోజే నిమజ్జనం పూర్తి చేసేలా తరలిరావాలని కోరుతున్నట్లు సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

### 9 వందల మంది ప్రమోషన్ కోసం నిరీక్షణ

### ఓఎం ప్రమోషన్ రాదు

### యుఎమ్ కాదు

### సింగరేణిలో వింత విధానం

సింగరేణి కంపనీ లోని 9 వందల మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రెయినీస్ ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నారు. కంపని తొమ్మిది వందల మందిని పాలిటెక్నిక్ అర్హతతో జె ఎం ఈ టీ లుగా రిక్రూట్ చేసుకున్నది. వాస్తవానికి వీరిని నేరుగా ఓవర్ మెన్ గా తీసుకోవాల్సి ఉండగా అన్యాయం చేస్తూ జె ఎమ్ఈ టీ లుగా తీసుకున్నది. గతంలో నేరుగా ఓవర్ మేన్గా తీసుకునే వారు. వీరిని ఉద్యోగంలోకి తీసుకునేముందు ఒక ఏడాది ట్రైనింగ్ చెపించుకున్నది. అనంతరం షాట్ ఫైరార్ గా మైనింగ్ సర్దార్ గా ఐదు యేండ్లు చేసిన తదుపరి ఓవర్ మెన్ గా ప్రమోషన్ ఇస్తామని కంపనీ చెప్పింది. కానీ ఎనిమిది యేండ్లు గడిచిన ఓవర్ ప్రమోషన్ రాక పోవడంతో ఇబ్బంది పడుతున్నారు. వీరిలో చాలామంది అండర్ మేనేజర్ ( సెకండ్ క్లాస్) పరీక్ష పాస్ అయ్యి సిద్ధంగా ఉన్నారు. కానీ వీరికి ఇంకా ఓవర్ మెన్ ప్రమోషన్ రాక పోవడంతో అండర్ మేనేజర్ కాలేక పోతున్నారు. ఇలా ఆరు వందల మంది ఎదురు చూస్తున్నారు. బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం ప్రకారం ఓవర్ మెన్ అంటే కార్మికుని కిందా లెక్క. కాక పోతే సూపర్ వైజర్ అదే అండర్ మేనేజర్ ఐతే అధికారిగా గుర్తిస్తారు. కాల క్రమేణా మేనేజర్, ఎజెంట్, జనరల్ మేనేజర్ స్థాయికి వెళ్తారు. కొందరు డైరక్టర్ లు అయినా సందర్భాలు కూడా వున్నాయి.




### 2018 క్యాడర్ స్కీమ్

2018లో కంపనిలో ఒక క్యాడర్ స్కీమ్ వచ్చింది. దీని ప్రకారం 2 ఏండ్లు షాట్ ఫైరర్, 3 ఏండ్లు సర్దార్ గా పనిచేసిన వారికి ఓవర్ మెన్ ప్రమోషన్ రావల్సి ఉండగా కంపిణి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నది. కానీ 2013లో రిక్రూట్ అయినా వారికి క్యాడర్ స్కీమ్ అమలు చేస్తూ వారికి న్యాయం చేస్తుండగా, 2016లో రిక్రూట్ అయినా వారికి అమలు చేయకుండా మొండికి వేస్తున్నది. కంపనీ ఒక్కటే, విధానాలు ఒక్కటే అయినా విది విధానాల అమలులో మాత్రం వ్యత్యాసం చూపిస్తున్నది.



### ఆర్థిక నష్టం- ప్రమోషన్ లో అన్యాయం..

కంపనీ లో జె ఎం ఈ టీ గా చేరిన వారు గ్యాస్ పరీక్ష పాస్ కావాల్సి ఉంటుంది. (బొగ్గు గనిలో విష వాయువుల గురించి ) ఇలా పాస్ అయినా వారి చేత పని చెపించుకుంటున్న కంపనీ ఆ రోజు నుంచి ప్రమోషన్ ఇవ్వడం లేదు. గ్యాస్ పరిక్షా పాస్ అయినట్లు ధృవీకరణ పత్రం వచ్చినప్పటి నుంచి మాత్రమే ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తుంది. ఈ ధృవీకరణ పత్రం ధన్ భద్(మైనింగ్ కేంద్ర కార్యాలయం) నుంచి రావడానికి కనీసం 6 నెలల సమయం పడుతుంది. అయితే మైనింగ్ ఇన్స్పెక్టర్ మాత్రం పాస్ అయినా తేదీ నుంచి అమలు చేస్తూ సర్టిఫికెట్ పంపిస్తుండగా కంపనీ మాత్రం తన చేతికి అందిననప్పటి నుంచీ అనలు చేస్తున్నది. పని చేపించునప్పటి నుంచీ కాకుండా సర్టిఫికెట్ వచ్చినా తెదిని పరిగణనలోకి తీసుకుంటున్నది. దీనితో వీరు ఇంక్రిమెంట్ పరంగా, ప్రమోషన్ లో కూడా నష్ట పోతున్నారు.

### జె ఎం ఈ టి నుంచి డైరక్టర్ వరకు.

సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ గా చేరి డైరక్టర్ స్థాయికి ఎదిగినా వారు ఎందరో ఉన్నారు. కంపనీలో డైరక్టర్ అంటే విధాన పరమైన నిర్ణయాలలో భాగస్వామి అవుతారు. అంతటి అత్యున్నత స్థానంలో వున్నవారు సైతం ఇప్పుడు ఈ జె ఎమ్ ఈ టీ ల కోసం పట్టించు కోవడం లేదు. ఓవర్ మెన్ ప్రమోషన్ లో కాలయాపన అవుతుండడం వలన భవిశ్యత్ లో వీరు అత్యున్నత ప్రమోషన్ల కోల్పోయే ప్రమాదం ఉన్నది. 2016 బ్యాచ్ జె ఎం ఈ టీ లు కూడు అదే ఆందోళన చెందుతున్నారు. కంపనీ ఇప్పటికైనా తమకు 2018 నాటి క్యాడర్ స్కీమ్ అమలు చేసి న్యాయం చెయ్యాలని వారు కోరుతున్నారు.



**పోతుల పరంధాం కుమార్**
**సీనియర్ జర్నలిస్టు**
**9705346713**

## కన్నెర్ర చేసిన కార్మికులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మందమర్రి ఏరియాలోని కేకే5 గనిలో మంగళవారం రాత్రి రెండో బదిలీ ముగించుకొని మెయిన్ రైడింగ్ మీదిగా గని పైకి వస్తున్న మోకేన్ పెల్లి లక్ష్మణ్ కోల్ కట్టర్ మార్గం మధ్యలో పడిపోయారు. వెనుకనే వస్తున్న మరో నలుగురు కార్మికులు ఇది గమనించి కనీస సదుపాయాలైన స్ట్రేక్చర్ లేకపోవడంతో కదలిక లేని కార్మికుడిని మోసుకుంటు పైకి తీసుకెళ్లి అంబులెన్స్ లో స్థానిక డిస్పెన్సరీకి తరలించారు. అటుపిమ్మట రామకృష్ణ పూర్ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే కార్మికుడు లక్ష్మణ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో రాత్రి మూడోవ బదిలీ కార్మికులు తీవ్రస్థాయిలో మండిపడుతు విధులు బహిష్కరించే పరిస్థితి నెలకొంది. కొందరు కార్మిక సంఘం నాయకుల జోక్యంతో కార్మికులు యధావిధిగా విధులు నిర్వహించారు. బుధవారం ఉదయం మొదటి బదిలీ కార్మికులతో కలిసి అన్ని కార్మిక సంఘాలు నాయకులు పెద్ద సంఖ్యలో గని వద్దకు చేరి లక్ష్మణ్ మృతిని గని ప్రమాదంగా పరిగణించాలని తీవ్రమైన ఆవేదనతో ఆందోళనలు చేపట్టారు. గని కార్మికులు మాట్లాడుతూ భూగర్భంలో రాకాసి బొగ్గు కోరల్లో భయానక ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాల బారిన పడి ప్రాణ భిక్ష కోసం ఆసుపత్రికి వెళ్లాలంటే అత్యవసరమైన సదుపాయాలు కాదు కనీస సౌకర్యాలకు కార్మికులు నోచుకోవడం లేదని స్పష్టం చేశారు. విధులు నిర్వహించబోమని నిరసన వ్యక్తం చేసిన కార్మికులు, కార్మిక సంఘం నాయకుల వద్దకు ఏరియా జిఎం గజర్ల దేవేందర్, గని అధికారి ప్రవీణ్, పీఎం శ్యామ్ సుందర్ లు చేరుకొని కార్మికులను శాంతింపజేశారు. కార్మికుడి మృతి కార్మికులకే కాదు తమకు తీరని లోటే అంటూ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. గని రెండోవ లెవల్ పదిహేనవ మెయిన్ రైడింగ్ పోల్ వద్ద లక్ష్మణ్ పడివున్నట్లు ప్రమాదానికి గల కారణలు శవపరీక్ష అనంతరం తెలుపతమని అన్నారు. అయితే కార్మికులు ప్రతిస్పందిస్తూ అధికారుల బాధ్యతలు సరే బాధిత కుటుంబ పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. లక్ష్మణ్ మృతిని గని ప్రమాదంగా పరిగణనలోకి తీసుకోవడం వల్ల మృతుడి కుటుంబానికి కొద్దిగా భరోసా లభిస్తుందన్నారు.






## మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

### షెడ్యూలు ఖరారు చేస్తున్న పిసిసి చీఫ్

**హైదరాబాద్, నీలగిరి వార్త**

రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. ఇకపోతే పార్టీలో సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 19-09-2024




# ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకుఈ పంట నమోదు చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 18.

పెద్ద దోర్నాల మండలంలోని రైతులందరూ ఖరీఫ్2024 కాలములో ఇప్పటివరకు సాగుచేసిన వివిధ పంటలైన పత్తి,మిరప, కంది,పొగాకు,ఆముదము,కూరగాయలు మొదలగు పంటలను ఈ పంట నమోదు ఈనెల 23 -9-2024 తేదీ నాటికి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంటలను ఆఫ్ నందు నమో చేసుకోవాలని,మరియు రైతులు ఈ కేవైసీ చేయించుకున్న వారికి వ్యవసాయ పథకాలు అమలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో బుధవారము తెలిపారు.

# స్ప్రేయింగ్ పనులు ప్రారంభించిన చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా నిలగిరి వార్త :

పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు గ్రామంలో మూడవ విడత దోమల నివారణ చర్యలలో భాగంగా మలాథియన్ స్ప్రేయింగ్ పనులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్ప్రేయింగ్ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ వి పెద్దిరాజు , హెచ్‌వి నాగరత్నం ,ఎఎన్ఎం లు ఆశాలు మరియు గ్రామ సర్పంచ్ వనము రాంబాబు సెక్రెటరీ వరలక్ష్మి పాల్గొన్నారు.

# నీళ్లు లేక అల్లాడుతున్న అయిన ముక్కుల గ్రామ ప్రజలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 18.



పెద్ద దోర్నాల మండలం, దోర్నాల మేజర్ గ్రామ పంచాయతీ లోని అయిన ముక్కుల గ్రామము, ఎస్సీ పాలెం లో గత మూడు రోజుల నుండి త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయిన ముక్కుల గ్రామంలో ఉన్న గంజాంకయ్య బావి సమీపంలో ఉన్న బోరు కాలిపోయి సుమారు పది రోజులైన ది.ఆ బోరు ను టాక్టర్ తో పైపులు పైకి పీకుతుండగా బోరుకు మధ్యలో వీరుక పోయినది. మో టారు పైకి రాలేదు, అడుగు భాగమునకు వెళ్లలేదు. బోరు మోటర్ బోరు బొక్కలో మధ్యలోనే ఇరు క్కుపోయింది.దీంతో అయిన ముక్కుల గ్రామంలో త్రాగేందుకు నీరు లేక,పశు వులకు దాహార్తి తీర్చేందుకు నీరు దొరక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరియు ఎస్సీపాలెంలో ఉన్న బోరు లో నీళ్లు లేవని ఆ బోరు మోటర్ ను వదిలే శారు.ఎస్సీ పాలెంలోత్రాగేందుకు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. కావున బోరు మోటర్‌ను బిగించి నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.ట్యాంకర్ ద్వారా అయినా నీటిని తోలి అయిన ముక్కుల గ్రామ ప్రజలకు త్రాగునీరును అందించాలని. నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరారు.

# జన్మన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం.





పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 18.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో డి ఎల్ డి ఓ.అధ్యక్షతన జరగబోవు ప్రధానమంత్రి జర్మన్ కార్యక్రమంపై పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలోసాయికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ కార్యక్రమం 11 అంశములపైజరుగునున్నారు.ముఖ్యంగాచెంచు గిరిజనులకు, పక్క గృహాలు, విద్యుత్తు,ప్రతి ఇంటికి కొళాయి, మౌలిక సదుపాయాలు,నాణ్యమైన విద్య,నాణ్యమైన ఆరోగ్యము, అంశములపై అధికారులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ గ్రామ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు కనిపించకుండా పోయారు

పాఠశాల ఆవరణ గోడదూకి పారిపోయినట్లు
చెబుతున్న పాఠశాల ప్రిన్సిపాల్
ఉదయం అల్పాహారం చేసి పాఠశాల నుంచి
ముగ్గురు ఒకేసారి పారిపోయారు
ముగ్గురు విద్యార్థులు పదవ తరగతి
లెటర్ రాసి పారిపోయిన విద్యార్థులు
పాఠశాలలో ఎలా వదిలిపెట్టామో అలా తమ
పిల్లల్ని తమకు అప్పజెప్పాలి
తమ పిల్లలను క్షేమంగా తీసుకురావాలి
విద్య కోసం పంపిస్తే బెదిరించి పంపిస్తారా
వంట మనసులు నర్సు వేధింపులే కారణం
అంటున్న తల్లిదండ్రులు
రెండు రోజులు అయినా జాడ కనిపించని
విద్యార్థులు
ఆందోళనలో తల్లిదండ్రులు






దేవరకొండ నీలగిరి వార్త

ఉజ్వల భవిష్యత్తు కోసం తమ చిన్నారులను కార్పొరేట్ స్థాయి విద్యను అందించే మైనార్టీ పాఠశాలల్లో చేర్పించి భవిష్యత్తు కోసం ఎదురుచూస్తూ కలలు కంటున్న మా కలలను మైనార్టీ పాఠశాలలో వేధింపులతో తమ పిల్లలు దూరమయ్యారని మై నార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అంటు న్నారు. దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి ఖాదర్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలం



గాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో నుండి ఈనెల 17వ తేదీ మంగళవారం నాడు ఉదయం 8 గంటల సమయంలో పాఠ శాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు షేక్ తౌఫిక్ ఉమార్ గ్రామం జాన్ పహాడ్, ముజీబ్, గ్రామం హాజార్ గూడెం, అబ్దుల్ రెహమాన్ గుమ్మడవెల్లి, చెందిన విద్యార్థులు మైనార్టీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు. ఈనెల 16న బీసీ గురుకుల పాఠశాల నుండి మూడు నల్ల కవర్లతో కూడిన పాకెట్లను బీసీ గురుకుల పాఠశాల నుండి అందించారని ఆ కవర్లను ముగ్గురు విద్యార్థులు కవర్లను తీసు కొని వెళుతున్న సమయంలో పాఠశాల స్టాఫ్ నర్స్ జ్యోతి శెట్టి విద్యార్థులను గమనించి పిలిచి కవర్లను తెరిచి చూసింది .అం దులో కళ్ళు ప్యాకెట్లు ఉండడంతో మందలించి పాఠశాలకు పం పించింది. తిరిగి 17 తేదీ మంగళవారం ఉదయం అల్పాహారం తీసుకున్న ముగ్గురు విద్యార్థులు తమ ఇంటిలో విషయం తెలుస్తుందని ఉత్తరం రాసి పప్పు సారి అంటూ గోడ దూకి వెళ్లిపోయారని సమాచారం. దీంతో తల్లిదండ్రులకు 17 మధ్యా హ్నం విద్యార్థుల్లోని మేనమామ ఒకరు పాఠశాలకు చేరుకు న్నారు. పాఠశాలలో జరుగుతున్న హడావుడిని చూసి విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు అసలు విషయం



తెలుసుకునేలోపు విద్యార్థులు కనిపించకుండా వెళ్లారని ఆ నోటా ఈ నోటా తెలిసి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఇప్పటివరకు విద్యార్థులు జాడ ఇంకా కానాల రాకపోవడంతో తల్లిదండ్రులలో ఆందోళన చెందుతున్నారు.

**పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ వివరణ**

విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయ అధ్యాపక బృందం కృషి చేస్తుందని పాఠశాల నుండి వెళ్లిన విద్యార్థులు తప్పకుండా వస్తారని ఆయన అన్నారు. సం ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. కోరు కొండ సీఐ నరసింహులు ఎస్సై రమేష్ పాఠశాలకు చేరుకొని వివరాలు సేకరించి సిసి పుటేజి ద్వారా విద్యార్థు ఎక్కడకి వెళ్లి ఉంటారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

**తమ బిడ్డను ఎలా వదిలిపెట్టి వెళ్ళాము అలానే తమ గొప్ప చెప్పాలి విద్యార్థి తండ్రి మస్తాన్**

తమ బిడ్డను పాఠశాలలో ఎలాగైతే క్షేమంగా వదిలి భవిష్యత్తు కోసం చదువుకుంటాడని నమ్మకంతో పాఠశాలలో వదిలి వెళ్ళమని ఇప్పుడు తీరా తమ కుమారుడు కనిపించడం లేదని దానికి పూర్తి బాధ్యత పాఠశాల వహించాలని తమ కుమారున్ని తమకు క్షేమంగా అప్పజెప్పాలని ఆయన తెలిపారు.

# నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ లోని నిజామాబాద్ కు చెందిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ కు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిఖత్ జరీన్ కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం నిఖత్ ను డీఎస్పీగా నియ మిస్తూ జారీ చేసిన ఆర్డర్ కాపీని తెలంగాణ డీజీపీ జితేందర్ స్వయంగా నిఖత్ కు అందజేశారు. కాగా నిఖత్ జరీన్ ఇస్తాంబుల్ లో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ లో వరల్డ్ ఛాంపియన్షిప్ సాధించింది. గత ప్రభుత్వం నజారానతోపాటు, నివాస స్థలాన్ని కేటాయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డును ప్రధానం చేయగా.. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్-1 కేడర్ ఉద్యోగామిస్తానని హామీ ఇచ్చి, దానిని నిలబెట్టుకుంది.



# జన్మదిన సందర్భంగా రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా బుధవారం కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొనే ముందు కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విప్ దంపతులకు కళ్యాణమండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వీరి వెంట ఏఈఓ బి.శ్రీనివాస్ రమేష్ బాబు పర్యవేక్షకులు తిరుపతి రావు ఉన్నారు.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఘనసన్మానం**

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏఈఓ లు శ్రీనివాస్ రమేష్ బాబు లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



## నీరు నిలువన్న ప్రాంతాలలో బ్లీచింగు చల్లే కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 18.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు దోమలు ఈగల నివారణలో భాగంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో నీరును తొలగించి, బీజింగ్ పౌడర్ ను చ లే కార్యక్రమం బుధ వారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ పెద్ద దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు లు మాట్లాడుతూ గ్రామా లలో ప్రతి ఒక్కరూ ఇంటి ముందు నీరు నిలవకుండా చూసు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. పరిసర ప్రాం



తాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం. దర్శనం పోలయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. నారాయణ రెడ్డి, సచివాలయ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎస్ఐ మహేష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలోని పెద్దచెరువులో ఈ రోజు గణేష్ విగ్రహ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. దీనికి సహకరిం చిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎల్లారెడ్డి ఎస్సైమహేష్ .

## మాదారంలో అధిక బ్లాస్టింగ్ వల్ల ప్రజలకు తప్పని నిత్యం ఇబ్బందులు

### నిమ్మకు నీరేత్తినట్లుగా చోద్యం చూస్తున్న అధికారులు





నీలగిరి ప్రతినిధి జిన్నారం

అధిక బ్లాస్టింగ్ లతో ప్రక్క గృహాలు క్రూలీ పోతున్నందున కంకర క్రషర్ల యజమాన్యం మీద చర్యలు తీసుకోవాలని, అధిక బ్లాస్టింగ్ ల వల్ల నష్టపోయిన రైతులకు, ప్రజలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కంకర క్రషర్ల కంపనీ యాజమాన్యాల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ మాదారం గ్రామ పోరాట సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల ముందు ముందు గ్రామ ప్రజలతో కలిసి ఏలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి అయినా సిద్ధంగా ఉన్నామని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించవలసి ఉంటుందని జేఏసీ నాయకులు హెచ్చరించినారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన దంపతులు అంకం నవ్య ఆంజగౌడ్

### స్వతంత్ర సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజగౌడ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 18:

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గౌడ సంఘం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పురోహితులు సాంబశివశర్మ ఆధ్వర్యంలో అంకం ఆంజనేయులు గౌడ్ నవ్య దంపతులు గణనాథు నికి శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి 5 నైవేద్య లంబోదరుడికి పూజలు సమర్పించారు. వాయుపుత్ర యువజన గౌడ యూత్ సంఘం సభ్యులకు గణేష్ విగ్రహాన్ని ఇప్పించిన దాత అయినందున నవ్య అంజా గౌడ్ దంపతులకు వరిగుంతం గౌడ సంఘ యువత సభ్యులు శాలువాల తో ఘనంగా సన్మానించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రతి రాత్రి పూజలో దంపతుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం యువజన నాయకులు ఉపేంద్రగౌడ్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శేఖర్ గౌడ్, బుచ్చ గౌడ్,మహేందర్ గౌడ్, రాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్,సంతోష్,క్రాంతి కుమార్, లక్ష్మణ్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్,సాకేత్ గౌడ్,అజయ్ గౌడ్ వీరితోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 18:

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేటలో బుధవారం నాడు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వామి చాతుర్మాసా దీక్ష సందర్భంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి స్పీకర్ విచ్చేయ గా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు



నీలగిరి ప్రతినిధి జిన్నారం

మాదారం గ్రామపంచాయతీ మరియు అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. గ్రామపంచాయతీ వద్ద గ్రామ కార్యదర్శి: నవీన్ కుమార్, అమరవీరుల స్తూపం వద్ద నియోజకవర్గ విద్యార్థి నాయకుడు సాయమొల్ల విజయ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించినారు. అనంతరం తెలంగాణ కోసం అసువులు బాసి అమరులైన వారి యొక్క కోరికలు నీళ్లు, నిధులు, నియామకాలను, ఈ ప్రభుత్వం చేపట్టేంతవరకు తమ శాయ శక్తుల ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి హోర్హులైన నిరుద్యోగులకు, ఉద్యోగాలు వచ్చేవరకు పోరాడుతామని మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా: గ్రామ సర్పంచ్ (మాజీ) శ్రీమతి సరిత – సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు: కె.రాజు గౌడ్, వార్డు సభ్యులు: భగవాన్ సింగ్, భాస్కర్ యాదవ్, రాజుసింగ్, (మాజీ) వార్డు సభ్యులు: దొమ్మ దశరథ, అరేందర్ గౌడ్, సుదర్శన్,కుర్మ దుర్గయ్య,సంపత్, బిజెపి నాయకులు: చెరుకుల మల్లేష్,అనీల్, నల్తూరి మణిరత్నం, మరియు గ్రామ యువజన సంఘాల నాయకులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## నేటి నుంచి హాజరత్ షేక్ శహబుద్దిన్ తుర్కీ రహేమతుల్లా ఉర్సు ఉత్సవాలు

జహీరాబాద్ నీలగిరి వార్త 18:

ఆయన చూపే శేఖాపూర్ గ్రామానికి రక్ష, ఆయన దర్శనం లేనిదే గ్రామస్తులు బయటికి అడుగు పెట్టరు అంటే ప్రజలకు ఉన్న భక్తి శ్రద్ధలతో నమ్మి ప్రతి ఏడాది (రబ్బీల్ అవ్వాల్ 15, 16) అనగా 19, 20 సెప్టెంబర్ నాడు తేదీన గ్రామంలో కులమతాలకు అతితంగా హాజరత్ షేక్ శహబుద్దిన్ తుర్కీ రహేమతుల్లా జాతర ఉత్సవాలు నిర్వహించుకుంటారు. జాతర ఉత్సవాలు అంగర వైభవంగా జరుగుతుంది. 674 సం రాల క్రితం యుద్ధం చేసుకుంటూ వస్తున్న క్రమంలో తన తల శేఖాపూర్ గ్రామంలో పడగా తల లేకుండా యుద్ధం చేసుకుంటూ వెళ్తున్న షేక్ శహబుద్దిన్‌ని చూసి ప్రజలు తల లెకుండా వ్యక్తి వెళ్తున్నడని అరుపులు వేయడంతో కోహిర్ గ్రామంలో అక్కడికక్కడే మాయం అయిపోయి తల శేఖాపూర్ గ్రామంలో మొండెం కోహిర్ లో ఉండటంతో గత 674 సం రాలుగా అత్యంత భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహిస్తుండగా కోహిర్‌లో నామమాత్రంగానే జియారత్ కార్యక్రమన్ని చేపడుతున్నారు. గత నాలుగు సంవత్సరాలు హాజరత్ షేక్ శహబుద్దిన్ ఉర్సు ఉత్సవాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, అకోల, ఔరంగబాద్, ఉస్మానబాద్, ఉద్గిర్, లాతూర్, ముంబై, పూణే సిటీలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, రాయచూరు, గుల్బర్గా, చించొలితో పాటు మరిన్ని నగరాల నుంచి పెద్దఎత్తున జనాలు హాజరై దర్గాను దర్శించుకుంటారు, తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్, కోహిర్, సంగారెడ్డి, సదాశివపేట్, పటన్ చేరు, హైదరాబాద్, వరంగల్, తాండూరు, మర్పల్లి, వికారాబాద్ పట్టణాలతో అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. జాతర నిర్వాహక కమిటీ బాద్యులు ఖిజర్ యఫై, జాతర కమిటీ



అధ్యక్షుడు చష్మోద్దీన్ బృందం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నాడు అంతర్జాతీయ ఖవ్వాల్ లు అయిన అనిస్ రాయిస్ సబ్రీ జమ్మూ కాశ్మీర్, హంసర్ హయత్ నిజమీ ఢిల్లీ మొదటి రోజు తమ ప్రదర్శనను కనబరుస్తారు. రెండవ రోజు శుక్రవారం నాడు అజీమ్ నాజ ముంబై మహారాష్ట్ర, ముజ్తబా నాజ అలహాబాద్ యూపీ ప్రదర్శన కనబర్చబోతున్నారు. రెండవ రోజు ప్రత్యేక ఖవ్వాల్ గా జునేద్ సుల్తానీ ప్రముఖ ఖవ్వాల్ చేత భక్తి గీతాలు అలపించబోతున్నారు. జాతరకు ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, సామాజిక సేవకులు పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ సమర్పిస్తారు. శనివారం నాడు దంగల్ షరీఫ్ తో జాతర ముగుస్తుంది..

## గణనాథుడి నిమజ్జనోత్సవం సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీలో పాల్గొన్న నాయకులు

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి..

### జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి..

### మాజీ టి టిఎస్ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్



జహీరాబాద్ నీలగిరి వార్త 18:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో మంగళవారం రాత్రి



నిర్వహించిన శ్రీ గణనాథుడి నిమజ్జనోత్సవంలో భాగంగా సార్వజనిక్ గణేష్ కమిటీ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో మరియు వివిధ సంఘాల నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టట్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి, మాజీ టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. నిమజ్జన వేడుకల్లో చిన్నారులు, మహిళలు సంప్రదాయ నృత్యాలు కోలాటాలు ప్రదర్శిస్తూ ముందుకు కదిలారు. సార్వజనిక్ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక వేడుకలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన చిన్నారులు యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, సార్వజనిక్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మించడానికి భూమి పూజ చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు



నీలగిరి ప్రతినిధి జిన్నారం

మాదారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మించుటకు భూమి పూజ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో: ముదిరాజ్ నాయకులు జలుగరి మల్లేష్, మాచబోయిన ఆంజనేయులు,కాజిపల్లి ఎల్లయ్య,మాచబోయిన నర్సింలు, మాచబోయిన లింగం,తోట్ల నర్సింలు, మాచబోయిన వెంకటేష్, పుట్ట రమేష్, తోట్ల రామకృష్ణ,(మాజీ) సర్పంచ్: శ్రీమతి సరిత – సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు: కె.రాజు గౌడ్,చంద్రశేఖర్,కె. అంబదాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు: గడ్డమీది గణేష్, కుర్మ దుర్గయ్య,యం.సుదర్శన్, మటన్ చెరువు విద్యార్థి జేఏసీ నాయకులు ఎస్. విజయ్ గౌడ్,యల్. అరేందర్ గౌడ్, మంత్రి శంకర్ మరియు ముదిరాజ్ యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుల నిమజ్జనం

### మెదక్ జిల్లా కేంద్రంలో గణనాథుడి శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే డ్యాన్స్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 18:




మెదక్ జిల్లా కేంద్రంలోని పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం విగ్రహాల నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగిం ది. ఈ సందర్భంగా మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఏం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి కౌన్సిలర్ లు పార్టీ నాయకులు. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణ నాథుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. గణనాథుడి శోభాయాత్ర మెదక్ పట్టణంలో ఘనంగా జరిగింది. బుధవారం జరిగిన గణేశ్ నిమజ్జనంలో భాగంగా చిన్నారులు,యువతి, యువకులతో మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు నాయకులతో కలసి నృత్యాలతో హోరెత్తించారు. గణేశ్ శోభా యాత్రలో మాజీ ఎమ్మెల్యే డ్యాన్స్ నృత్యాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గణేష్ మండలి ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి డ్యాన్స్ చేశారు. యువత సైతం మాజీ ఎమ్మెల్యే,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కౌన్సిలర్లు డ్యాన్స్ చేస్తూ జై గణేశ్ మహారాజ్ కీ జై,గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని ఆ గణనాథుని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనంలో మెదక్ పట్టణ ప్రజలు యువత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి డిజె సౌండ్ తో డ్యాన్స్ లతో ఘనంగా గణేష్ శోభయాత్ర నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొంటూరు చెరువు వద్ద నిమజ్జన సమయంలో గణేష్ మండలి సభ్యులు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని సంతోషాల మధ్య నిమజ్జనం చేయాలని సూచించారు. అదేవిధంగా కొంటూర్ చెరువు వద్ద గణపతుల నిమజ్జన సమయంలో ఏలాంటి ఇబ్బంది సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం. లావణ్య రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,బీమరి కిషోర్,ఆర్కే శ్రీనివాస్, జయరాజ్,సుంకయ్య,మాజీ కౌన్సిలర్ చంద్రకళ,నాయకులు లింగ రెడ్డి,ప్రభు రెడ్డి,మోచి. కిషన్,జుబేర్ అహ్మద్,శంకర్, గోపాల్,సాంగ,శ్రీకాంత్, రవి,గట్టేష్,కిరణ్,భువన్, చందు పాషా,అమీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం 2005 బోర్డు పెట్టలేని దీన స్థితిలో మెదక్ మున్సిపల్ కార్యాలయం

### సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న అధికారులు

### స్వతంత్ర సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజాగౌడ్




నీలగిరి వార్త మెదక్ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 18:




మెదక్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ను తుంగలో తొక్కుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులు వారి పై చర్యలు తీసుకోవాలని స్వతంత్ర సమాచార హక్కు చట్టం మెదక్ జిల్లా అద్యక్షులు అంజ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు పట్టణానికి మూల స్తంభమైన మున్సిపల్ కార్యాలయంలోనే సమాచార హక్కు చట్టానికి విలువలేదు పట్టణానికి ప్రథమ పౌరుడిగా పిలవబడే మున్సిపల్ చైర్మన్ ఉన్నటు వంటి మున్సిపల్ కార్యాల యంలోనే మున్సిపల్ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని బస్టు పాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టానికి సంబంధించిన అధికారుల పేర్లతో కూడిన బోర్డులో సహాయ పౌర సమాచార అధికారి పేరు లేకపోవడం అప్పిలేట్ అధికారి అయిన మున్సిపల్ కమిషనర్ పేరు కూడా సరిగ్గా లేకపోవడం ఇది ఎంతవరకు సమంజసం అని స్వతంత్ర సమాచార హక్కు చట్టం మెదక్ జిల్లా అధ్యక్షులు అంజగౌడ్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గంగరాం గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి యూసుఫ్ ఖాన్ విమర్శించా రు. ఇంత విలువైన చట్టానికి ఇంత లోకువగా చూడడం ఇంత హేళనగా వ్యవహరించ డం మున్సిపల్ కమిషనర్ కు ఎంతవరకు సమంజసం అని ఆయన దుయ్యపడ్డారు. ఏదేని సమాచారం కొరకు మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద సమాచారం కొరకు దరఖాస్తు పెడితే మున్సిపల్ సమాచార అధికారులు అట్టి సమాచారా న్ని ఇవ్వకుండా నెలల తరబడి జాప్యం చేస్తు కాలయాపన చేస్తున్న అధికారులపై చర్య తీసుకోవాల్సిన అప్పిలేట్ అధికారి మున్సిపల్ కమిషనర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తురన్నారు. కాబట్టి సంబంధిత పౌర సమాచార అధికారుల అప్పిలేట్ అధికారి అయిన మున్సిపల్ కమిషనర్ పై త్వరలోనే జిల్లా కలెక్టర్ స్పందించి రాష్ట్ర స్థాయిలో సమాచార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తానని జిల్లా అధ్యక్షులు తెలిపారు.



ముదిగొండ మండల పరిధిలోని ముత్తారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మన ఊరు మనబడికి సంబంధించిన పనులు పరిశీలించటం జరిగింది. స్వేచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏడి నాగేశ్వరావు సెక్రెటరీ గౌతమి పాల్గొన్నారు.

## వరదల్లో సర్వస్వం కోల్పోయి మనస్థాపంతో వ్యక్తి మృతి



**ఖమ్మం అర్బన్, నీలగిరి వార్త సెప్టెంబర్ 18:**
ఇటీవల వరదల్లో ఇల్లు మునిగి సర్వస్వం కోల్పోయిన ఒక వ్యక్తి మనస్థాపానికి గురై మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే దంసలాపురం కాలనీ ఆరో లైన్ కి చెందిన చింతల ఉపేందర్ (53) కొంతకాలం నుండి అనారోగ్యానికి గురయ్యాడు. ఇటీవల కాలంలో తన కూతురు భర్త కూడా ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దాంతో మరికొంత పనస్థాపానికి గురైన ఉపేందర్ ఇటీవల ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్యం మెరుగుపడుతున్న క్రమంలో ఇటీవల కాలంలో మున్నేరు వరదల బీభత్సానికి ఇల్లు పూర్తిగా మునిగిపోవడమే కాకుండా ఇంటిలోనే వస్తువులతో సహా సర్వసం కోల్పోయాడు. వరద బీభత్సం తగ్గిపోయిన తర్వాత ఇంటికి వచ్చి చూసుకున్న ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో వైద్యం నిమిత్తం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, భర్తను కోల్పోయిన కూతురు భార్య ఉన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఉపేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలి అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం మరియు దాతలు ఎవరైనా స్పందించి ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**నీలగిరి వార్త సెప్టెంబర్ 18:**
కొత్త పేటలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదం చేయించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబుద్ధికి,సిద్ధికి నాధుడని, సకల విఘ్నాలకు వినాయకుడు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా,సకల కార్యాలను నెరవేర్చే వరసిద్ధి ప్రదాత వినాయకుడన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో, ఆరోగ్యాలుతో జీవించాలని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్ల శ్రీనివాస్ యాదవ్, బంటి, శ్రీకాంత్ నితిన్ కిరణ్ గౌతమ్ యాదవ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి : తాసిల్దార్ సునీత

**ముదిగొండ మండలం సెప్టెంబర్ 18**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బాణాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి మండల స్థాయి క్రీడా పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు కావలసిన జర్సీలను మండల తహశీల్దార్ సునిత మరియు ఆ గ్రామ పూర్వ విద్యార్థి అయినటువంటి పల్లెపొంగు రాజశేఖర్ తన జీవిత గురువు అయిన గ్రామ పెద్దలు డాక్టర్ పల్లెపొంగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా తన కర్తవ్యంగా భావించి సేవా బావ దృక్పథంతో విద్యార్థులకు జర్సీలను అందించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముదిగొండ మండల తహసిల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమని భవిష్యత్తులో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపదేశించడమైనది. ఇదే పాఠశాలలో చదివి మళ్లీ అదే పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో జెర్సీలను అందజేసిన రాజశేఖర్ ని అభినందించి మండలంలోని ప్రతి ఒక్కరు



కూడా ఇలాంటి సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలకి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఇన్చార్జి హెడ్ మాస్టర్ వజీర్ పాషా, ధన్ రాజ్, వెంకటేశ్వర్లు, కవిత, పరశురామ్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరట్ల పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

### అమ్మవారికి జల బిందెలతో అభిషేకం

### రంగ రంగ వైభవంగా అమ్మవారి కళ్యాణోత్సవం

### కల్లుగీత కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 18:**
ఖమ్మం అర్బన్ పరిధిలోని బల్లేపల్లి (పాండురంగాపురం) కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కమిటీ నేతృత్వంలో రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత కొంతకాలంగా ఇక్కడ విగ్రహాలను ప్రతిష్ఠించాలని కల్లుగీత కార్మిక సంఘం నిర్ణయం మేరకు అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కమిటీ ఏర్పడి ఎల్లమ్మ తల్లికి గుడిని నిర్మించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బోడపట్ల నాగేశ్వరరావు, చిర్రా రాంబాబు, కోశాధికారి బత్తిని ఉపేందర్, గౌరవాధ్యక్షులు తీగల వెంకటేశ్వర్లు, పోతగాని వెంకన్న, అనంతు వెంకటాద్రి, కట్టెకోల వెంకన్న, ఆర్థిక సహకారం అందించిన బత్తిన వెంకన్న, కమిటీ సభ్యులు జిల్లెల్ల నవీన్, వీరన్న, పోలంపల్లి వెంకన్న, మాచర్ల మహేందర్ ల నేతృత్వంలో అహర్నిశలు శ్రమించి ఈ నిర్మాణంలో ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులను అధిగమించి అమ్మవారి కార్యక్రమాన్ని తలపెట్టి గౌడ కులస్తులు భక్తులు ఏకతాటిపై ముందుకు కదిలారు. ఈ కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మామిడి ఆకుల తోరణాలు కట్టారు ఆ తర్వాత పుట్ట బంగారం తెచ్చారు. బుధవారం ఉదయం పూజారి అంజయ్య నేతృత్వంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి ఒక జలబిందెతో మహిళలు జలబిందెలతో అమ్మవారి గుడి వద్దకు వచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి పోతురాజుల విగ్రహాలను నవధాన్యాలు, నవరత్నాలతో ప్రతిష్టించారు. ఆ తర్వాత మహిళా భక్తులు బోనాలు తెచ్చి పటం వేశారు. అనంతరం అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు ఏర్పాటు చేశారు. బల్లేపల్లి పాండురంగాపురం పరిసర ప్రాంతాల భక్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ లు హాజరై అమ్మవారి సేవలో తరించారు.

## ఇసుక లేక పని దొరకడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ చెక్కపల్లి రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మికుల ఇసుక లేక పని దొరకడం లేదని కార్మికులు ఆవేదం వ్యక్తం చేశారు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటియుసి కడారి రాముల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఊరిలోకి పుష్కరావడం లేదని కార్మికులకు ఉపాధి కరువై ఇబ్బందులు జరుగుతూ ఉన్నాయని గత ప్రభుత్వంలో ఎన్నో ధర్నాలు చేసి ఎమ్మార్వోలకు లెటర్ ఇచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది కానీ ఎలాంటి స్పందన లేక గత 15 రోజుల క్రితం గూర్చిన వర్షాలకాలంగా కార్మికులకు ఇబ్బంది జరుగుతుందని వెంటనే వేములవాడ నియోజకవర్గం ప్రతిరోజు పర్మిషన్లు ఇవ్వాలని లేనివిడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ఈ కార్యక్రమంలో పెంట మల్లయ్య సత్తి నామాల లక్ష్మీరాజ్యం నరసయ్య పండుగ రాములు దేవరాజ్ మల్లేశం కార్మికులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులో చెలరేగిన మంటలు కమ్ముకున్న పొగలు

### త్రుటిలో తప్పిన ప్రమాదం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సు లో బ్యాటరీల వద్ద జరిగిన సాంకేతిక లోపం వల్ల సెల్ఫ్ మోటర్ వైర్లు కాలిపోవడం వల్ల ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. ఈ ఘటన పట్టణంలో కలకలం రేపింది. దీంతో బస్సులో ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో అందులోని విద్యార్థులు భయంతో కేకలు వేశారు. అది గమనించిన స్థానికులు అప్రమత్తమై విద్యార్థులను రక్షించారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది పిల్లలు ఉన్నారు. ఈ ఘటనలో పిల్లలంతా క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే రవాణా శాఖ అధికారులు బస్సును తనిఖీ నిర్వహించి బస్సు ఫిట్నెస్ బాగానే ఉంది కానీ బ్యాటరీ లో ఒక వైరు స్పార్క్ తోని పొగ వ్యాపించడం జరిగిందని అధికారులు తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు మాత్రం ప్రతి నెలకోసారి రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహించాలని అధికారులను కోరారు. ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని వారికి తల్లిదండ్రులు విన్నపించారు.

## మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌ని ఘనంగా సన్మానం చేసిన లక్ష్మణ్‌రావు ఠాకూర్

**నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండల్ హెడ్ క్వార్టర్లులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెనూగు నగేష్ ను నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు శాలువతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ఠాగూర్, మరియు సాయ గౌడ్ , మన్నె వెంకట్, మేకల గోపాల్, శ్రీనివాస్ గౌడ్, మొన్నె విజయ్



,పల్లె రాజు మేకల, షకీల్, కుమ్మరి విట్టల్ నరసింహులు, నీరుడి భీమయ్య, దివిటి కిష్టయ్య, జక్కుల శేఖర్, తెనూ గూ గోపాల్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్ టూ డోర్ ఓటర్ల సర్వే పరిశీలన

### లోపాలు లేని ఓటర్ల జాబితాల తయారీయే లక్ష్యం...

### తహశీల్దార్ సునిత ఎల్జిబెత్

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18**
ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలైన పండ్రేగుపల్లి, ఖానాపురం, న్యూ లక్ష్మీపురం, సువర్ణాపురం తదితర గ్రామాలలో మండల రెవిన్యూ అధికారి సునిత ఎల్జిబెత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మండలంలో లోపాలు లేని ఓటరు జాబితాల రూపకల్పనే లక్ష్యమని, ఇందుకోసం గత కొద్ది రోజుల నుంచి సర్వే జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత బీఎల్‌వోలు గ్రామ పంచాయతీ సెక్రటరీలు డోర్ టూ డోర్ ఓటర్ల సర్వే నిర్వహిస్తున్నారా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు.



## నీలగిరి వార్త కథనానికి స్పందన






**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**
అద్వాన రోడ్లు జనం అవస్థలు అని బుధవారం నీలిగిరి వార్త పత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రోడ్లు మరమ్మత్తులు చేయించారు. నిత్యం ముదిగొండ మండలంలో ఉండే సమస్యలను నీలగిరి వార్త ప్రచురించడం ముందంజలో ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా నీలగిరి వార్తకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## అన్నప్రసాద సేవ సంఘం కమిటీని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి






**నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**

బుధవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, చైర్ పర్సన్ చాంబర్లోని అయ్యప్ప కమిటీని మర్యాద పూర్వకంగా సన్మానించారు జరిగింది, ఈ కార్యక్రమంలో, అయ్యప్ప సేవా సంఘం మరియు అన్నప్రసాద సేవా సంఘ కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, కోశాధికారి సోమిశెట్టి నారాయణ,ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గంజి సతీష్,నవీన్, విశ్వనాథుల రాజేందర్, బూస రవికుమార్, కూర శ్రీనివాస్, వెతుకురు శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు,మల్లేష్ యాదవ్,గారి పల్లి శ్రీధర్,బొమ్మరిల్లు శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు చాట్ల వంశీకృష్ణ, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న మహిళ ఆద్యపక పోస్టులు భర్తీ

### అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మెరిట్ జాబితా ఆధారంగా ఎంపిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల లో ఖాళీగా ఉన్న మహిళ ఆద్యపక పోస్టులను భర్తీ చేయడానికి గత సంవత్సరం జూలైలో నిర్వహించిన అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మెరిట్ జాబితా ఆధారంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న సబ్జెక్టు పోస్టులకు ఎంపికైన 1:3 అభ్యర్థుల జాబితాను వెబ్సైట్లో ఉంచనైనది ఎంపికైన అభ్యర్థులు 19 సెప్టెంబర్ రోజున జరిగే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక సెట్ జిరాక్స్ తో ఉదయం 10 గంటలకు డిఇఓ ఆఫీసులో హాజరుకావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలియజేశారు అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే క్రింద నెంబర్లకు కాల్ చేయగలరని హెల్ప్ డెస్క్ నెంబర్స్ 9642959599, 9493111179 ఈ నెంబర్ల లో సంప్రదించవచ్చని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం కేజీబీవీల ఇన్చార్జి పద్మజ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన శోభయాత్ర



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం యం కే ఆర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి నిమ్మజ్జన శోభా యాత్ర బుధవారం అంగరంగ వైభవంగా పురవీధుల గుండా నృత్యాలతో సంప్రదాయ పద్ధతిలో భక్తిశ్రద్ధలతో అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వద్యా హారిక పవన్ నాయక్ 1,21,000/-. కలిషం వేలం పాట వంకునావత్ కమల లీమ్యా నాయక్ 1,03,116/- ఆపిల్ వేలం పాట భూషరాజు అలివేలు వెంకటయ్య 25,116/- ఈ కార్యక్రమం లో లిమ్యనాయక్. తవుర్య నాయక్. హన్మనాయక్. మణిపాల్. సుభాష్. రాధాకృష్ణ. రాజునాయక్(మీసేవ). ఏ కిషన్ నాయక్.తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం లోని మనోజ్ టాకీస్ పక్కన పట్టణ మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు ఘనముగా జరిగినది ఈ సందర్భంగా మేదరి సంఘం నాయకులు వారి చేతి నైపుణ్యం కలిగినటువంటి చాటలు, బుట్టలు, విసనకర్ర, గంపలు, గోతడకలు, తడకలు గృహోపకరణ వస్తువులు స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేసి ప్రదర్శించారు వెదురు ప్రపంచానికి చాలా ఉపయోగమని పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతుందని నేడు వాడేటువంటి ప్లాస్టిక్, సింథటిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి పర్యావరణ పరిరక్షణ కి ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది కులవృత్తులైనటువంటి అట్టి వారికి ప్రభుత్వం భూమిని ఏర్పాటు చేసి వెదురు చెట్లను పెంచి వారికి జీవనోపాధితో పాటు పారిశ్రామిక పద్ధతిలో పర్యావరణం పరిరక్షణను కాపాడుకునేటువంటి వెదురు చెట్లను పెంచి సహజమైనటువంటి గృహోపకరణ వస్తువులను తయారు చేసే విధంగా స్వయం ఉత్పత్తికి కేంద్రాలను స్వయం ఉత్పత్తి శిక్షణ కేంద్రాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నీల రవికుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, బిసి మండల అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, రజక సంఘం నాయకులు అంజయ్య , చొల్లేటి భాస్కరాచారి, చొల్లేటి కుమార్, మేదరి సంఘం నల్గొండ జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి యనమల దేవేందర్, దేవరకొండ మేదర్ సంఘం అధ్యక్షులు తోకల సైదులు, గౌరవ అధ్యక్షుడు బొమ్మిడి వెంకటయ్య, యనమల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి రెడ్డి కోటేశ్వర్ ,యలమల శ్రీధర్, యలమల కృష్ణ, శేఖర్ వెలమల గోపీచంద్ ,హేమ సుందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ బాధ్యతారహితం కారణంగానే మైనార్టీ గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

**విద్యార్థుల అదృశ్యంపై తల్లిదండ్రులకు ఎలాంటి భరోసా ఇస్తారు**

**కార్పొరేట్ విద్య అందుతుందని నమ్మకంతో మైనార్టీ గురుకుల పాఠశాలలో చేరికలు**

**నమ్మకాన్ని వమ్ము చేస్తున్న పాఠశాల**

**ముగ్గురు విద్యార్థులు అదృశ్యంపై తీవ్రంగా పరిగణిస్తున్నాం**

**జాతీయ మానవ హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**



దేవరకొండ నీలగిరి వార్త

పేద మైనార్టీ విద్యార్థులకు విలువలతో కూడిన ఉన్నతమైన విద్య అందిస్తారని నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను వదిలి వెళితే బాధ్యతా రహితంగా వ్యవహరిస్తారా? దేవరకొండ మండలం లోని కొండ భీమనపల్లి హెచ్ఆర్డి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల పాఠశాలలో విద్యను అభ్యసించే ముగ్గురు విద్యార్థులు మంగళవారం అదృశ్యం కావడం ఇప్పటివరకు దొరకకపోవడం పై జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన పాఠశాలను సందర్శించి ఉజ్వల భవిష్యత్తు ఉన్నటువంటి మైనార్టీ విద్యార్థులు ముగ్గురు అదృశ్యం కావడానికి కేవలం పాఠశాలలో ఉన్న ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వంట సిబ్బంది నర్స్ తదితరులు కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. పేదకి మైనార్టీ విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అందుకు విరుద్ధంగా పాఠశాలలో జరుగుతున్నటువంటి ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సైతం విద్యను అభ్యసించలేకపోతున్నారని తల్లిదండ్రులలో ఆందోళన మొదలవుతుందని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు క్షేమంగా తీసుకురావాల్సిన బాధ్యత సైతం ప్రిన్సిపాల్ పై ఉందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి గోడ దూకి పారిపోవడం జాతీయ మానవ హక్కుల సమితి తీవ్రంగా పరిగణిస్తుందని తెలిపారు.

## ఘనంగా త్రినయన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు 10,000 రూపాయలుఅందజేత**

**అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులు అనాధలు కాదు**

**చిన్నతనం నుండి విద్యార్థులకు విలువలను గౌరవ మర్యాదలునేర్పించాలి**

**పాఠశాల స్థాయి నుండి పెద్దలపట్ల గౌరవ మర్యాదలు నేర్పిస్తున్నాం**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో బుధవారం త్రినయన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు ఈ సందర్భంగా త్రినయన్ రెడ్డి తల్లిదండ్రులు లెంకల సత్యనారాయణ రెడ్డి లక్ష్మి మాట్లాడుతూ పెద్దలపట్ల గౌరవం మర్యాదలతో పాటు సంస్కారాన్ని పాఠశాల స్థాయి నుండే నేర్పించడం జరుగుతుందని ఇందిరాఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ లంకల సత్యనారాయణ రెడ్డి రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లెంకల లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో లెంకల సత్యనారాయణ రెడ్డి లక్ష్మీల కుమారుడు త్రీ నయన్ రెడ్డి శ్రీ చందన ( యూఎస్ఏ) జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలోని వృద్ధుల కోసం 25 కేజీల బియ్యం కిరాణా సరుకులను అందజేయడంతో పాటు ఉద్దని ఆశ్రమ నిర్మాణ కోసం పదివేల రూపాయలను అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో జన్మదిన జరిపించడానికి ముఖ్య కారణం చిన్నారులలో వృద్ధుల పట్ల సన్నగిల్లుతున్న ప్రేమ ఆప్యాయతలను తెలియజేయడం కోసం చిన్నారులతో వృద్ధాశ్రమంలో జన్మదినాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి హై స్కూల్ హెచ్ఎం కే .వెంకట్ రెడ్డి, రామ కృష్ణ, సుభాని అలీ, జమీరుద్దీన్, దీప్తి ,అప్సర బేగం, సూపర్వైజర్ జానకి ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల దిష్టి బొమ్మ దహనం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

బీజేపీ కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి, శివసేన నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఆదేశాల మేరకు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ల సూచన మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్‌స్టాండ్ వద్ద బిజెపి నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ లు మీడియా తో మాట్లాడుతూ బీజేపీ నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రవనీత్ బిట్టు, సంజయ్ గైక్వాడ్ లపై పోలీస్‌లు అటెంప్ట్‌టు మర్డర్ కింద కేసు పెట్టాలని ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇష్టం వచ్చిన్నట్లు మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ప్రధాన



మంత్రి అవుతారని బీజేపీ నాయకులు బయపడి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆదరణ ను తట్టుకోలేకపోతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ పై ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, లేదంటే బీజేపీ నాయకులను బయట తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వేములకొండ పద్మ , నాయకులు గండూరి రమేష్, అక్కినేపల్లి జానయ్య, నాగుల వాసు, రుద్రంగి రవి, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, నాగూ నాయక్, సాజిద్, సత్యనారాయణ రెడ్డి, పోలెబోయిన నర్సయ్య, అబూబకర్ సిద్ధిఖీ, దివ్య, దైద రవి, మల్లేష్, సైదులు, అరుణ్ కుమార్, సాయినేత తదితరులు పాల్గొన్నారు..

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక సహాయం

**ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో 59 వేల రూపాయలు స్నేహితునికి అందజేత**

**ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్న స్నేహితులు**

**ఆపద సమయంలో ఆదుకున్న స్నేహితులను మరువలేనంటున్న నందా చారి**

**వెన్నుముక సమస్యతో బాధపడుతున్న నందాచారి (శీను)**



దేవరకొండ నీలగిరి వార్త

చిన్ననాటి స్నేహితుడికి ఆపదొచ్చింది ఆపదను తెలుసుకున్న పదవ తరగతి 1989 – 90 బ్యాచ్ కు సంబంధించిన ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూప్ స్నేహితులు ఆపదలో ఉన్న స్నేహితుని పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. పదవ తరగతి దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన నందాచారి (శ్రీను) ఇటీవల వెన్నుముక సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మిత్రులు అందరూ కలిసి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 59 వేల రూపాయలను పోగుచేసి బుధవారం నందాచారి ఇంటికి వెళ్లి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ నాగరాజు యాదగిరి తో పాటు ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికీ మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవడమే స్నేహం అని తెలిపారు. తమ గ్రూపులో ఉన్న ఏ ఒక్క స్నేహితుడ్ని వదులుకునే ప్రసక్తే లేదని అన్ని రకాలుగా శక్తి మేరకు సహాయం అందించి అండగా ఉంటామని తెలిపారు. స్నేహితులు అందించిన ప్రోత్సహం ఆర్థిక సహాయం తాను ఎప్పుడూ మర్చిపోలేని తనకు ఇంత మంచి స్నేహితులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని నందాచారి (శ్రీను) అన్నారు ఈ కార్యక్రమంలో భాస్కరాచారి నాగరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మెలో భాగంగా గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆరోగ్యశ్రీ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ కార్యాలయం ముట్టడించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి రాష్ట్ర ఎస్క్యూటివ్ మెంబర్ విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్ ,జిల్లా కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ సమ్మె నోటీస్ ఇచ్చి 44 రోజులు గడిచినప్పటికీ ఈరోజుకి కూడా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ట్రస్ట్ ఆఫీస్ ముట్టడించడంతో పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. ఆరోగ్య మిత్రాల యొక్క ఏకైక డిమాండ్ ఆరోగ్య మిత్రాలకు డిపిఓ గా క్యాడర్ చేంజ్ చేయడంతో పాటు తక్షణమే 60 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా స్థాయిలో బుధవారం ఆరోగ్యశ్రీ సేవలు స్తంభించిపోయాయి. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ హాస్పిటల్ పనిచేసే 26 మంది ఆరోగ్యమిత్రాలూ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**23వ వార్డులో ఘనంగా గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం**

**చూపరులను ఆకట్టుకుంటున్న24 అడుగుల భారీ లంబోదరుణి విగ్రహం**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిడమర్తి మల్లన్న యువసేన నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ పిడమర్తి మల్లన్న చౌరస్తా నందు 23 వ వార్డులో పిడమర్తి మల్లన్న యువసేన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని 24 అడుగుల విగ్రహం దగ్గర బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాట లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల హరిచరణ్ 100, 116రూపాయలకు దక్కించుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి యువసేన నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పిడమర్తి ప్రసాద్, పిడమర్తి మధు, పిడమర్తి వెంకటేష్, పిడమర్తి మహేష్, పిడమర్తి భరత్, బాచి, మహేందర్, సంపత్, జెమిని, శ్రీకాంత్, చింటూ, వేల్పుల ప్రశాంత్, ఒగ్గు నర్సి, రావుల జానీ, పాల్వాయి కృష్ణ, పాల్వాయి శివ, సచిన్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని లడ్డూ వేలంపాట



దేవరకొండ నీలగిరి వార్త

మారుతీనగర్ కాలనీ తట్టి అన్నారం గ్రామం లో గణేష్ ఉత్సవ్ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు ను వేలం పాట లో రూ. 35600/- లకు రాజేంద్రనగర్ వాస్తవ్యులు రమేష్ గౌడ్ – శ్రీమతి స్వర్ణ గౌడ్ దంపతులు గెల్చుకున్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రెసిడెంట్ భాస్కరాచారి, జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబెర్స్ మధు, రమణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షున్ని ఘనంగా సన్మానం చేసిన బొంపల్లి రాములు గుప్త



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తాను జూకల్ మాజీ సర్పంచ్ బొంపల్లి రాములు గుప్తా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 23 తారీకున తన ప్రమాణ స్వీకారం రాగలరని ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూకల్ సీనియర్ వైశ్య సంఘం సభ్యులు పలువురు పాల్గొనడం జరిగింది.

## మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశానుసారం మరియు కాబోయే మినిస్టర్ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ అడుగు జాడలల్లో నడుస్తూ



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

వినాయక నగర్ ఏరియాలో నివాసముంటున్న ఒక నిరు పేదల పెళ్లి ఖర్చు నిమిత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకొని, ఆ కుటుంబానికి 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరిగింది, పెళ్లి అనేది నూరేళ్ళ బంధం, ఆ బంధం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆగిపోకూడదనే మంచు ద్దేశంతో ఇట్టి కార్యక్రమం చెయ్యడం జరిగింది . ఆ గణనాధుని ఆశీర్వాదం నాకు ఉన్నంత కాలము నేను ప్రజలకు సేవ చేస్తూ ఉంటాను. నా చుట్టూ ఉండే వారు, నాతో ఉండే వారు అందరూ నా వాళ్ళు. నా వాళ్ళ కు బాధ కలిగితే నేను చూస్తుఉండలేను. "అందరూ బాగుండాలి, అందులో నేను ఉండాలి" పిట్టల నాగరాజు అన్నారు..

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జ్వరం దగ్గు జలుబు ఒళ్ళునొప్పులు లాంటివి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డాక్టర్ సంప్రదించండి**

**అర్కతల గ్రామం మాజీ సర్పంచ్ వడ్డె రాములు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



గత 15 రోజుల నుండి కురిసిన వర్షాలకు ఈ సమయంలో సీజన్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని గ్రామంలోని మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆర్కతల గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే రాములు ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సీజన్లో సీజన్ వ్యాధులు ఎక్కువగా రాకుం డా ఉండడం కోసం మన చుట్టుపక్కల పరి సర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. చుట్టుపక్కల పరిసరాలలో దోమలు నిల్వ ఉండకుండా నీటి నిల్వ ఉన్న ప్రదేశాలను తొలగించాలన్నారు. పాత టైర్లు కానీ బయటపడవేసిన చెత్తాచెదారం నిల్వ ఉండకుండా పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. దోమల వల్ల టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడటం కన్నా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు


**పెద్దవాగులో గణేశ్ నిమజ్జనం**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం

భక్తుల ఆనందోత్సాహాల మధ్య గణనాథుని నిమజ్జనోత్సవం నవాబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో ఘనంగా సాగింది.వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే మండపం వద్ద ఉద్వాసన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ కమిటీల సారథ్యంలో వాహనాని విద్యుద్దీపాలతో, రంగురంగుల పూలతో అలంకరించి విఘ్నేశ్వరులను నిలిపారు.లడ్డూ వేలం పాట నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు,పలు వస్తువులు, లడ్డూలు చేజిక్కించుకున్నారు.ధూప, దీప నైవేద్యాలతో విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సాహంగా సాగిన శోభాయాత్రల్లో డప్పు చప్పుళ్లకనుగుణంగా యువతీ యువకులు నృత్యాలు చేశారు. దాండియా, కోలాటాలు ఆడి సందడి చేశారు. 'గణపతి బప్పా మోర్యా'నినాదాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి.నిమజ్జన యాత్ర రాత్రి వరకు నిమజ్జనం కొనసాగగా వినాయక మూర్తిని వాగుల్లో నిమజ్జనం చేసి వెళ్లిరా.. విఘ్నేశ్వరా అంటూ సాగనంపారు.

## వినాయక.. సెలవిక..



**ప్రశాంతంగా ముగిసిన గణపతి శోభాయాత్ర...!!**

**నృత్యాలతో హెూరెత్తించిన యువత....!!**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తుల విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం వద్ద స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని యూత్ సభ్యులు లడ్డు వేలం పాటను వేశారు.లడ్డు వేలం పాటలో తూము రాజు రూ.50వేలకు మొదటి లడ్డు,పరమటి ప్రశాంత్ రూ.20 వేలకు రెండవ లడ్డు, చాకలి జంగయ్య రూ.14 వేలకు మూడవ లడ్డును, చాకలి లింగం రూ.15 వేలకు నాలుగవ లడ్డును దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కమిటీ సభ్యులు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపుకు భక్తిశ్రద్దలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, మహిళలు, యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని వార్తాపత్రికలో వచ్చిన కథానానికి స్పందించిన అగ్రికల్చర్ ఏఓ

**చిట్టిగిద్దలో మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏవో ప్రసన్నలక్ష్మి**

**సైంటిస్టులతో పరిశీలన జరిపిస్తాం**

**వ్యవసాయ అధికారి 858 సీడ్ ఇంచార్జ్**

**సమాచారానికి నిరాశ చెందిన రైతు**

**నష్టపోయిన పంటకు తగిన న్యాయం చేయాలి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

నవబుపేట్ మండల పరిధిలోని చిడిగిద్ద గ్రామానికి చెందిన బక్కని నర్సింలు పంట పొలంలో మొక్కజొన్న నాసిరకంగా వచ్చిందని ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన నవాబుపేట్ వ్యవసాయ అధికారి ఏఓ ప్రసన్నలక్ష్మి స్పందించి బుధవారం ఆ రైతు పంటపొలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటలోని 858 సీడు ఈ విధంగా నాసిరకం పంట రావడం మండల పరిధిలో ఇది మొదటి సారి అని తెలిపారు. ఇటువంటి సందర్భాలు నవబుపెట్ మండల పరిధిలో ఇప్పటివరకు రాలేదని తెలిపారు. రైతుకు ఈ విధంగా పంట నష్టం జరగటం ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకునేందుకు సైంటిస్ట్సను పిలిపించి పరిశీలన చేపిస్తామని తెలిపారు. విధంగా పంట బుట్ట ఎదగకపోవడం మొక్కజొన్న దంటు సన్నబడటం ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకోవాలంటే సైంటిస్టులు చే పరిశోధించాలన్నారు. ఎవరి లోపం జరిగిందో ఇప్పుడే నిర్ధారణ చేయలేమని అన్నారు. మరొక గ్రామాలలో ఇదే సీడ్ ను పరిశీలన చేసాం కానీ ఇటువంటి సంఘటనలు ఎక్కడ కూడా కనిపించలేదన్నారు.



సీడ్ 858 మొక్కజొన్న కంపెనీ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి వివరణ.

మొక్కజొన్న 858 సీడ్ కంపెనీ వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి అగ్రికల్చర్ ఏఓ ప్రసన్నలక్ష్మితో పాటు రైతు పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం పంట పొలాన్ని పరిశీలన చేయడం జరిగిందన్నారు. మొక్కజొన్న బుట్ట క్రాప్ కు వచ్చిన తర్వాత పరిశీల చేద్దామని అనుకున్నానని సమాధానం ఇచ్చారు. రైతుకు జరిగిన సంఘటనను కంపెనీ యాజమాన్యానికి వారం రోజుల క్రితం సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. కంపెనీ మేనేజ్మెంట్ అందుబాటులో లేనందున మూడు రోజుల తర్వాత వచ్చి పరిశీలన చేస్తామన్నారు. కంపెనీ మేనేజ్మెంట్ ను తీసుకొని వచ్చి ఎందుకు సిడ్ ఈ రకంగా ఉందో అర్థం కావడం లేదు అన్నరు.

**నిరాశ చెందిన రైతు...ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేకూర్చాలని రైతు ఆవేదన.**

బుధవారం నవాబుపేట్ మండల వ్యవసాయ అధికారి ఏఓ ప్రసన్నలక్ష్మి మరియు మొక్కజొన్న సీడ్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి వీరు పరిశీలించిన తీరు అసంతృప్తిగా ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యం కానీ సంబంధిత అధికారులు కానీ రైతు స్థానంలో ఉండి రైతు పడే కష్టాలు తెలుసుకొని సమన్యాయం జరిపించాలని కోరారు. తన పంటను తానే నాశనం చేసుకోవాలని ఏ రైతు కూడా



ఇష్టపడడు కానీ నా పంటను నేనే నాశనం చేసుకున్నా అనే ధోరణిలో వీరు ఇరువురు మాట్లాడినారని తెలిపారు. వేరేచోట పంట బాగుంది నీ పొలంలోనే ఈ విధంగా ఉండటం దానికి మేము ఏమి చేయలేము అని భావంతో మాట్లాడిన విధానం ఇంకా కృంగ తీసే విధంగా ఉందన్నారు. నా పంట పొలంలో పంట నష్టపోయి నేను బాధలో ఉంటే నాకు న్యాయం చేకూ ర్చాల్సింది పోయ వేరే గ్రామాలలోని పంట పొలాలను చూ పించి నా లోపం ఉన్నట్లు హేళన చేసినట్లు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. మొక్కజొన్న విత్తనం విత్తనది మొదలుకొని ఎరువులతో కలుపు తీయడంలో ఎప్పుడు కూడా నిర్లక్ష్యం చేయలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పంట పొలంలో మొక్కజొన్న పండడానికి ఎంతైతే పెట్టుబడి పెట్టాలో అంత పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. సరైన సమాధానం చెప్పలేక సైంటిస్ట్లను పిలిపిస్తామని అధికారి కంపెనీ ఉన్నతాధికారులను పిలిపించి పరిశీల చేస్తామని సీడ్ వికారా బాద్ జిల్లా ఇన్చార్జి చెప్పడం నిరాశకు గురిచేసిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి సరైన విచారణ జరిపించి ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని సరైన న్యాయం చేకూర్చాలని రైతు ఆవేదనతో కోరారు.

## గంగమ్మ ఒడికి గౌరి పుత్రుడు



ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 18):

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి హస్తినాపురం లోని హెచ్ ఎస్ ఆర్ రామచంద్ర మనోహర్ అపార్ట్మెంట్ లోని గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన గణణాథునికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సాహంగా ఊరేగింపుగా తీసుకెళ్ళి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.యువతి యువకులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జై భోలో గణేష్ మహరాజ్ కి జై అంటు హెూరెత్తించారు.విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మండపం వద్ద వేలం పాట పోటా పోటీగా సాగింది. స్వామి వారి కలశం ను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. చివరకు అపార్ట్మెంట్ వాసి ఆర్ సర్వన్ కుమార్, ఆర్.బాలమణి దంపతులు రూ.5 లక్షల 21వెయ్యికి సొంతం చేసుకున్నారు. అనంతరం ఈ దంపతులు వారి కుటుంబం సభ్యులతో కలిసి గణేష్ ఉత్సవాలలో పాల్గొన్ని, ఉత్సవ



కమిటీ సభ్యుల చేతుల మీదుగా స్వామి కలశం ను అందుకున్నారు.తర్వాత అందంగా ముస్తాబు చేసిన హహనంలో గౌరి తనయుని గంగమ్మ ఒడికి చేర్చారు. వారిని ఉత్సవ కమిటీ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు అబినందిచారు.

## హాఫీజ్ పేట్ శివాలయం యూత్ గణేశ్ లడ్డూను దక్కించుకున్న వేణు గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హాఫీజ్పెట్ శివాలయం యూత్ గణేష్
మొదటి లడ్డూ 1,55,000/- వేణూ గౌడ్
రౌండవ లడ్డూ 79,000/- తెల్లాపూరు కార్ వాష్ ఆనంద్.
కైవసం చేస్కున్నారు.వారి కుటుంబంలో గణపతి ఆశీషులూ ఊండాలి అని కోరుకుంటున్నాం అని తెలిపారు.

## చేతికందేల వేలాడుతున్న మెయిన్ లైన్ విద్యుత్ కేబుల్ వైర్



**ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా...?**

**మెయిల్ లైన్ విద్యుత్ వైర్ ను సరి చేయాలంటున్న కేజీబీవీ విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట

విద్యుత్ వైర్ అనేది అత్యంత ప్రమాదకరమైన శక్తి లాంటిది. మేల్ లైన్ వైర్లు ఎల్లప్పుడూ సంబంధిత అధికారులు పరి శీలించాలి. కానీ నవబుపేట్ మండల పరిధిలో ఈ పరిశీలన మర్చిపోయినటువంటి సంఘటన కళ్లకు కనిపిస్తున్నది. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు నవాబుపేట్ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవబుపెట్ మండలం కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ లో మనిషి పోతే తన తలకు తగిలే విధంగా ఉందని విద్యార్థుల యొక్క తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. కేజీబీవీ గ్రౌండ్ లో ట్రాన్స్ఫారం



నుంచి ఎన్ఆర్ఈజీఎస్ వరకు మెయిన్ లైన్ కేబుల్ వైర్ ను స్తంభాలకు బిగించడం జరిగిందని అన్నారు. ప్రమాదం జరిగేంతవరకు వేచి చూడడం కన్నా ఉన్న సమస్యను త్వరలో పూర్తి చేసుకోవడమే అందరికీ మంచిదని తెలిపారు. జరగరాని నష్టం జరిగిన తర్వాత ఎంత హడావిడి చేసిన ప్రయోజనం ఏమి ఉండదు. ఈ హాస్టల్ మెయిన్ రోడ్డుకు ఉన్న కానీ ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం ఇంతకన్నా దుర దృష్టం ఏముంటదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెయిన్ లైన్ విద్యుత్ కేబుల్ వైర్ ను పైకి బిగించాలని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## వినాయకుని లడ్డూ వేలం పాటలో దక్కించుకున్న ఎత్తరి పూజారి గిరయ్య



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ విలేజ్,వడ్డెర బస్తి వెంకటేశ్వర్ నగర్లో మియాపూర్ వడ్డెర సంక్షేమ సంఘం వారు నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ గణనాధుని నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కొలువైన గణపయ్య లడ్డు ప్రసాదం వేలంపాటలో ఎత్తరి పూజారి గిరయ్య 1,67,001 కు లడ్డు కైవసం చేసుకున్నారు. కావున ఈ గణనాధుని ఉత్సవ కార్యక్రమంలో మియాపూర్ గ్రామం పెద్దలు, చుట్టుపక్కల కాలనీ వాసులు, ఇతర కమిటీ సభ్యులు మరియు గణనాధుని ఉత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో ఉద్యోగులు ఇవ్వాలని

**ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం మెమోరడం ఇచ్చారు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బుధవారం నాడు కలిసి మెమోరండం అంద జేశారు.ఈ సం దర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గతంలో డిఎడ్ 2007-2009 ప్రవేట్ అయిన డిఎడ్ అభ్యర్థులు 2008 డీఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్లో ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవ కాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నీ కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ అభ్యర్థులకు 2008 డీఎస్సి లో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంత కోర్టును ఆశ్ర యించడం జరిగిందని దీంతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008. డీఎస్సీ లో అభ్యర్థులందరూ పరీక్ష రాయడం జరిగిందని సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్ లో పేర్లు నమోదు అయ్యాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం



జరిగిందని అన్నారు..కానీ ఉద్యోగులు ఇవ్వకుండా విత్ ఓల్డ్ లో పెట్టడం జరిగిందని ప్రిన్సిపాల్ సెక్రెటరీ వివరించారు ఆంధ్రప్రదేశ్ తరహాలో బీఎడ్ తో పాటు డి.ఎడ్ అభ్యర్థులకు ఉద్యోగులు ఇచ్చి న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు .దీంతో ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ప్రభుత్వం దృష్టి లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని ఆంధ్రప్రదేశ్ తరహాలో నే ఇక్కడ కూడా 2008.



వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అభ్యర్థులు పేర్కొ న్నారు కిషోర్ జగన్నాథ్ రెడ్డి. వెంకటేశం .శ్రీనివాస్ .వెంకట్ .ప్రవీణ్ .సురేష్. రఘు .అనూష .అనంతలక్ష్మి .గీతాంజలి. లత. సప్న .పద్మ నరసమ్మ .సునీత .తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలి

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఏఐసీసీ అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీర్ దాస్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి భారతీయ జనతా పార్టీ ఆఫీసును ముట్టడించారు. రాహుల్ గాంధీ పై బిజెపి నేత తన్వీర్ సింగ్ బయటకు వస్తే చంపేస్తామని మీ నానమ్మకు ఇందిరాగాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానీ హోంమంత్రి అమిత్ షా కానీ ఈ విషయంపై స్పందన కూడా లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మంత్రులను ఎంపీలను ఎమ్మెల్యేలను రోడ్లపైన తిరగకుండా చేస్తామని ఆమె హెచ్చరించారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని ఈ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారని రాహుల్ గాంధీ ని చంపేస్తామని రాహుల్ గాంధీ నాలుక కోసి తెస్తే 11 లక్షలు ఇస్తామని ఇష్టం వచ్చినట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని ఆ మాటలు ఖండిస్తున్నామని పాక జ్ఞానేశ్వరి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆఫీసును ముట్టడించిన మహిళలను అరెస్టు చేసి బేగంపేట పోలీస్ స్టేషన్కు తరలించారు.

# హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున బీబీపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. పాఠశాలలోని 10, 9వ విద్యార్థులకు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, హెచ్ఐవి వచ్చిన వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. కౌమార దశలో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎం. రవీంద్ర రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు విశ్వమోహన్, వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం లో బుధవారం వినాయకుడు మండపం నుంచి నిమజ్జం చేయడానికి బయలుదేరుతున్న జై గణేశా జై జై గణేశా అంటూ డిజె చప్పులతో 11 రోజులలో నుండి 12 రోజులకు చేరుకొని నిమజ్జనం చేయడానికి భక్తులు మంగళహారతితో శోభాయాత్రకు బయలుదేరిన బిబిపేట అన్నియు అసోసియేషన్ దాదాపు 20 గణపతులు ఈరోజు వెళ్లడం జరిగింది. నిమజ్జనం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినందుకు వినాయకుని ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసారి ఎంతో మంచిగా పండుగా చేసుకొని భగవంతుని పూజలు చేసుకుని నిండు నూరేళ్లతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ మళ్ళీ రావాలే గణపయ్యాన్ని నిమజ్జానికి చేసిన తర్వాత బాయ్ బాయ్ గణపయ్య అంటూ మళ్ళీ రావాలి గణపయ్య అంటూ భక్తులు పెద్ద మొత్తంలో ఆనందం వ్యక్తం చేశారు.

# రెడీమిక్స్ లారీ డ్రైవర్‌లకి రావలసిన వేతనం ఇప్పించిన రవిసింగ్

నీలగిరి సంపాదకులు జిన్నారం

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలోనీ ఇండస్ట్రీ ఏరియా ఆర్ డి సి కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ డ్రైవర్ లు సందీప్, కుమార్ సాహెూ, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది,ఏమి కారణం లేకుండా ఇద్దరినీ లారీ ఓనర్ లడ్డు డ్రైవర్ లనీ ఉద్యోగం నుంచి తీసివేయడం జరిగింది,రెడీమిక్స్ డ్రైవర్ లకి రెండు నెలల, వేత్తనం ఇద్దరికీ కలిపి మొత్తం రూ 56000 వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ఇద్దరు రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ఆర్ డి సి కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, లారీ ఓనర్ లడ్డు దగ్గరికి వెళ్లి డ్రైవర్ లకు ఇద్దరికీ రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం రెండు నెలల వేతనం ఒక్కొక్కరికి రూ 28000 వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇద్దరికీ కలిపి మొత్తం రూ 56,000/-రూపాయలు ఇప్పించడం జరిగింది,డ్రైవర్ లు సందీప్, కుమార్ సహెూ, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరఫున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు,ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయండి

## మలిదశ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రుణమాఫీ విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్ అన్నారు. కుటుంబంలో ఒక్కరికైనా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ అవుతుందో లేదో అని ఆందోళనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు తమకు ఎందుకు రుణమాఫీ జరగడం లేదు తెలియక బ్యాంకులు అధికారుల చుట్టూ గత నెల రోజులుగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు నిరాశలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కుటుంబంలో ఇద్దరూ ముగ్గురికి రుణాలు ఉంటే అలాంటి వారి విషయంలో ఇంకా స్పష్టత లేదని సరియైన సమాచారం లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరికైనా రెండు లక్షల వరకు రుణమాఫీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రెడ్డి మల్లేష్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ



ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ హాయంలోనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారత రాష్ట్ర సమితి విజయం సాధిస్తుందని తెలంగాణ ప్రజలు అందరూ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

# రాహుల్‌గాంధీపై బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

## కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాసు శ్రీనివాసరావు

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి పట్టణంలో ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం అని మరియు శివసేన షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అసహనానికి గురిచేస్తున్నాయి అని.ఒకరేమో రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడుతారు.ఇంకొకరేమో రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షల బహుమానం ఇస్తామంటారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ఆగ్రహానికి గురికాకముందే బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవలన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు బిజెపిపై నిరసన వ్యక్తం చేస్తూ వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయాలని



పిలుపుని ఇస్తున్నాం రేపటినుండి జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలి.. రాహుల్ గాంధీ గారిపై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదుల మద్దతుతో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసు రావు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ పండ్ల రాజు ,శ్రీ గుడుగుల శ్రీనివాస్, శ్రీ గోనె్శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, వలపుశెట్టి భాస్కర్ ,సర్వర్, కిరణ్ లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయడం నల్ల బ్యాచ్ ధరించి నిరసన తెలుపడం వంటి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది.

# గర్భిణీ మహిళలకు సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత

## సకాలంలో రక్తాన్ని అందజేసిన సహాయ ఆచార్యులు వేణుగోపాల్ శర్మ..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న మంజుల (28) కి అత్యవసరంగా ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ శర్మ వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్ రెడ్క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియచేశారు. సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సహాయ ఆచార్యులుగా విధులను నిర్వహిస్తూనే గతంలో కూడా గర్భిణీ స్త్రీల కోసం,అత్యవసర



పరిస్థితుల్లో ఉన్నవారి కోసం రక్తాన్ని ఇస్తూ ఆదర్శంగా వేణుగోపాల్ శర్మ నిలవడం జరిగిందని వీరికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు.

# ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు, ఆక్షేపణలు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13 న ప్రచురించబడిన ముసాయిదా ఓటరు జాబితా లపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించ వచ్చని జిల్లా ఎన్నికల అధారిటీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ఈ నెల 13 న ముసాయిదా జాబితా ప్రకటించడం జరిగిందని, అట్టి జాబితాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే ఈ నెల 21 లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి లకు అందజేయాలని తెలిపారు. అట్టి అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తుది ఫోటో



ఎలెక్టోరల్ జాబితాను ఈ నెల 28 న ఆయా గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్ కాపీ లను రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షున్ని ఘనంగా సన్మానం చేసిన బొంపల్లి రాములు గుప్త



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తాను జూకల్ మాజీ సర్పంచ్ బొంపల్లి రాములు గుప్తా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 23 తారీకున తన ప్రమాణ స్వీకారం రాగలరని ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూకల్ సీనియర్ వైశ్య సంఘం సభ్యులు పలువురు పాల్గొనడం జరిగింది.

# నూతన షాపుని ప్రారంభించిన బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్





నీలగిరి వార్త హైదరాబాద్:

హైదరాబాద్ నగరంలోని కర్మన్‌ఘాట్‌లోని పోచమ్మ దేవాలయం సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ సెల్ వరల్డ్ స్టోర్‌ని ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు డా. చికోటి ప్రవీణ్ .

# రాళ్లకత్వ గ్రామం శివారులో నెలకొల్పిన కంకర క్రషర్స్ క్వారీలను పూర్తిగా తొలగించి అనుమతులు రద్దు చేయాలి



నీలగిరి ప్రతినిధి జిన్నారం

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్ పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ శివారిలో సర్వేనెంబర్ 286 రైతులకు ఇచ్చిన అసైన్డ్ మెంట్ ల్యాండ్ లో చట్ట విరుద్ధంగా నిబంధనలు ఉల్లంఘించి నూతన కంకర క్రషర్ పనులు కొనసాగుతుండడంతో రాళ్లకత్వ గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున సమస్యలు పరిష్కరించుకునే దిశగా రాళ్లకత్వ గ్రామంలో గతంలో నెలకొల్పిన కంకర క్రషర్స్ క్వారీలను అనుమతులు రద్దుచేసి పూర్తిగా తొలగించాలని గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి గ్రామ సమస్యల పరిష్కారం కోసం, రైతులను చెరువుకుంటలను కాపాడాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పనులు ఆపి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు మెమొరండం సమర్పించి విజ్ఞప్తి చేయడం జరిగింది,పటన్ చెర్వు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌కి సమస్య పరిష్కారం కోసం లేఖను పంపుతానని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

